www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
04.03.2024
సంపుటి:2 సంచిక:140

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# తెలంగాణకు మోడీ

- నేడు ఆదిలాబాద్ లో భారీ బహిరంగ సభ
- రేపు సంగారెడ్డిలో పర్యటన
- రూ.15,718 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరించనున్న ప్రధాని
- నేడు రాత్రి రాజ్ భవన్ లో మోడీ బస

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికల సమరశంఖాన్ని ప్రధాని మోడీ తెలంగాణ నుంచి పూరించనున్నారు. బీజేపీ తొలి జాబితా విడుదల అనంతరం ప్రధాని మోడీ తెలంగాణలో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈనెల 4, 5 తేదీల్లో మోడీ తెలంగాణలో పర్యటన కొనసాగనుంది. 4న ఆదిలాబాద్ జిల్లాలో, 5వ తేదీన సంగారెడ్డి లో పర్యటన ఉండనుంది. కాగా ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.6,697 కోట్లు, సంగారెడ్డిలో రూ. 9,021 కోట్లు మొత్తం రూ.15,718 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలకు హాజరుకానున్నారు. ఇదిలా ఉండగా 4వ తేదీ రాత్రి ప్రధాని రాజ్ భవన్ లో బస చేయనున్నారు.

తొలిరోజు ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ రామగుండంలో ఎన్టీపీసీ నిర్మించిన 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రధాని ప్రారంభించడమే కాక జాతికి అంకితం చేయనున్నారు. దీంతో మొత్తం 1,600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ ప్లాంట్లు అందుబాటులోకి రానున్నాయి. కాగా 5వ తేదీన సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(సీఏఆర్వో) ను ప్రధాని ప్రారంభించనున్నారు. విమానాశ్రయాలు,

..మిగతా 2 లో





# సమరానికి సై

- బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ
- ఈనెల 12న కరీంనగర్ లో గులాబీ గర్జన
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత
- బీఆర్ఎస్‌తోనే మేలని ప్రజల్లో చర్చ
- త్వరలోనే రైతులు రోడ్లు ఎక్కుతరు
- ఓడిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో కోసం తగ్గలే
- నేడే బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల ప్రకటన
- ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్
- ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజం
- మరమ్మతులు చేయాలే తప్ప.. రాజకీయం కాదు
- బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్ సభ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంసిద్ధమవుతోంది. వీలైనన్ని అత్యధిక స్థానాలు సొంతం చేసుకునేందుకు కార్యాచరణ రచించనుంది. ఈ క్రమంలోనే కరీంనగర్ వేదికగా ఈనెల 12వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదివారం తెలంగాణ భవన్ లో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గాల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావుల తోపాటు ఆయా నియోజకవర్గాల కీలక నేతలు హాజరయ్యారు.

**గెలుపు, ఓటములు కొత్త కాదు**

'అతి కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. రైతులు రోడ్లెక్కే పరిస్థితి తీసుకొచ్చారు. బీఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందనే చర్చ ప్రజల్లో మొదలైంది' అని కేసీఆర్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కు గెలుపు, ఓటములు కొత్త కాదని.. ఈ ఓటమితో కుంగి పోయేది, పొంగి పోయేది ఏమీ లేదన్నా మాజీ సీఎం. ఓడిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా తగ్గలేదన్నారు. ప్రజలంతా ఎమ్మెల్యే ఓడిపోవాలని, కేసీఆర్ మాత్రం గెలవాలని అనుకున్నారని.. అందుకే మనకు మొదటికే మోసం వచ్చిందని చెప్పారు.

**కరీంనగర్ లో గెలుస్తం**

ఉద్యమకాలం నుంచి తమకు సెంటిమెంట్ గా వస్తున్న కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఈనెల 12 బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖచ్చితంగా కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని.. రైతులు రోడ్లు ఎక్కుతారని చెప్పారు. బీఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందన్న చర్చ ప్రజల్లో ప్రారంభమైందని అన్నారు. శాసనసభ ఎన్నికల ఫలితాలను నేతలు పట్టించుకోవద్దని.. ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా

..మిగతా 2 లో



# పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో ఆనందం చూస్తున్నం

- హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నాం
- మార్చి 11 నుంచి ఇందిరమ్మ ఇండ్లు
- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

"కాంగ్రెస్ గృహజ్యోతి ఫేమస్ - కేసిఆర్ 24 గంటల కరెంట్ బోగస్" అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఇవ్వాల నల్గొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి నల్గొండ పట్టణం, తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఉచిత విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని నిర్మించి పేదలకు పంచలేదని, ఒక్క రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కానీ మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4 గ్యారెంటీలను అమలు చేస్తున్నాం, మరో వారంలో ఐదో గ్యారెంటీ అమలు చేయబోతున్నాం. ఇప్పటికే 25 వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చాం. గ్రూప్1 నోటిఫికేషన్ ఇచ్చాం, మెగా డీఎస్సీ ఇచ్చాం. 200 లోపు యూనిట్లు వాడుకునే పేదలందరికి జీరో బిల్లులు ఇచ్చి మా పరిపాలన సమర్థతను నిరూపించుకున్నామని మంత్రి చెప్పారు. అంతేకాదు.. రాబోయే రెండేండ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేసి నల్గొండ జిల్లాకు త్రాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

అంతకు ముందు నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్ లో జీరో విద్యుత్తు బిల్లుల వినియోగదారుల ఇంటికి వెళ్లిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో ఆనందం

..మిగతా 2 లో



# 6న ఢిల్లీకి తరలి రండి

- కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాల్సిందే
- రైతు సంఘాల పిలుపు.. 10న దేశవ్యాప్తంగా రైల్ రోకో

**విశాల భారతి , స్టేట్ బ్యూరో**

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు పలు ఇతర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 6న దేశ రాజధాని ఢిల్లీకి తరలి రావాలని రైతు నేతలు పిలుపునిచ్చారు. ఇటీవల జరిపిన ఆందోళనలో అసువులు బాసిన రైతు స్వగ్రామం బల్లాహ్‌లో ఆదివారం జరిగిన సభలో రైతు సంఘం నేతలు శర్వాన్ సింగ్ పంధేర్, జగ్‌జిత్ సింగ్

..మిగతా 2 లో

# రాష్ట్రంలో కల్లు బార్లు

- గీత కార్మికుల వృత్తిని ఆధునీకరించుకోవాలి
- గౌరవప్రదంగా కల్లు అమ్ముకుందాం
- కాంగ్రెస్ పవర్ లోకి వచ్చి 90 రోజులే అయ్యింది
- ఇప్పటికే దాదాపు హామీలు నెరవేర్చాం
- మంత్రి పొన్నం ప్రభాకర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

రాష్ట్రంలో త్వరలో కల్లు బార్లు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గీత కార్మికుల వృత్తిని ఆధునీకరించుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చి 90 రోజులే అయ్యిందని.. అయినప్పటికీ దాదాపు గ్యారెంటీలు అమలు చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో 'కల్లు బార్లు' ఏర్పాటు దిశగా కార్యచరణ రూపొందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వివిధ కుల వృత్తులు

..మిగతా 2 లో

# హైదరాబాద్‌లో మొగోడే దొరకలేదా..?

- పార్టీలో చేరని మాధవీలతకు సీటు కేటాయింపా?
- ఎంపీ సీట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి
- విజయ సంకల్ప యాత్రా.. అంటే ఏంటీ?
- బీజేపీ అధిష్ఠానంపై రాజాసింగ్ ఘాటు వ్యాఖ్యలు
- తొలిజాబితాపై ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. 9 మందితో బీజేపీ అధిష్ఠానం ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించగా.. ఈ లిస్టుపై రాష్ట్రంలోని కీలక నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి మహిళా నేత మాధవీలతకు ఛాన్స్ ఇచ్చింది బీజేపీ. అయితే.. దీనిపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. నిత్యం

..మిగతా 2 లో



# మనోళ్లు ఢిల్లీలో సత్తాచాటాలి

- ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు
- జాతీయ రాజకీయాల్లో మనోళ్లు కనిపించడం లేదు
- ప్రాంతీయ విబేధాలు వీడాలి
- పీవీ, సంజీవరెడ్డి లాంటి లీడర్లు ఇప్పుడెక్కడ?
- పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్ టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. తమిళనాడు మాజీ గవర్నర్, మాజీ డీజీపీ పీఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్టు చెప్పారు.

**ఢిల్లీకి వెళ్తే ఎవరిని కలవాలో తెలియని పరిస్థితి..**

"జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. ఇది అందరం నిశితంగా గమనించాల్సిన అంశం. నాడు సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారు. ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణం. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్తే .. ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరిస్థితి. మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడంలేదు.

**తెలుగు వారు మళ్లీ సత్తా చాటాలి..**

రాను రాను.. ఇది మన గుర్తింపు, గౌరవానికి సంబంధించిన అంశంగా మారుతుందేమో. ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో.. పార్ట్‌టైమ్ పాలిటిక్స్, ఫుల్‌టైమ్ బిజినెస్ చేసే

..మిగతా 2 లో



# సమరానికి సై

మొదటిపేజీ తరువాయి

పని చేయాలని గులాబీ బాస్ సూచించారు.

**త్వరలో బస్సు యాత్రలు**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో త్వరలో బస్సు యాత్రలు చేద్దామని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మండల స్థాయిలో పార్టీ సమావేశాలు పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. సోమవారం బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

నీళ్లు, విద్యుత్ ఇవ్వట్లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నీళ్లు, విద్యుత్ ఇవ్వట్లేదని కేసీఆర్ ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ విషయంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ విమర్శించింది. అధికారంలోకి వస్తే ఉచితంగా చేస్తామని మాట ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల్లో సమస్యలు రావడం సహజం. మధ్య మానేరులో సమస్యలు వస్తే వెంటనే మరమ్మతులు చేశాం. సమస్య వస్తే ప్రభుత్వాలు వెంటనే మరమ్మతులు చేసి పరిష్కరించాలి. ఒక్క పన్ను పాడైతే చికిత్స చేసుకుంటాం తప్ప మొత్తం పళ్లు పీకేసుకోలేం కదా అని గులాబీ బాస్ అన్నారు.

# తెలంగాణకు మోడీ

మొదటిపేజీ తరువాయి

ఎయిర్ నావిగేషన్ సేవలకు సంబంధించిన అంశాలపై పరిశోధన జరగనుంది. ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కమ్యూనికేషన్స్ డొమైన్ సిమ్యులేటర్స్, నెట్ వర్క్ ఎమ్యులేటర్, విజువలైజేషన్ అండ్ అనాలసిస్ ల్యాబ్స్, సర్వేలెన్స్ ల్యాబ్స్ నావిగేషన్ సిస్టమ్స్, ఎమ్యులేషన్ అండ్ సిమ్యులేషన్ ల్యాబ్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ థ్రెట్ అనాలసిస్ ల్యాబ్స్, డేటా మేనేజ్‌మెంట్ సెంటర్, ప్రాజెక్ట్ సపోర్ట్ సెంటర్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అండ్ టూల్స్ సెంటర్, నెట్ వర్క్ ఇన్‌ఫ్రా సెంటర్ వంటి కార్యకలాపాలన్నీ ఇక్కడి నుంచి కొనసాగనున్నాయి.

**ప్రధాని షెడ్యూల్ ఇదే..**

ప్రధాని మోడీ సోమవారం ఉదయం 10:20 గంటలకు ఆదిలాబాద్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అది ముగిసిన తర్వాత 11:15 గంటలకు భారీ బహిరంగ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అంటే దాదాపు 45 నిమిషాలు బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ సభ అనంతరం నేరుగా నాందేడ్ మీదుగా చెన్నైకు వెళ్తారు. అక్కడ పలు కార్యక్రమాలు ముగించుకుని తిరిగి రాత్రి 7:50 గంటలకు బేగంపేటకు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా రాజ్ భవన్ కు వెళ్లి రాత్రి బస చేస్తారు. 5వ తేదీన ఉదయం బేగంపేట నుంచి సంగారెడ్డి జిల్లాకు వెళ్లి పలు అభివృవద్ధి పనుల శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం 11:30 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరవుతారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా బేగంపేటకు చేరుకుని ఒరిస్సాకు వెళ్తారు.

# రాష్ట్రంలో కల్లు బార్లు

మొదటిపేజీ తరువాయి

మారుతున్నాయని చెప్పారు. అన్ని రకాల వ్యాపారాల తీరు మారుతోందని.. వాటితో పాటు గీత కార్మికుల వృత్తినీ ఆధునికీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా కల్లును కల్తీ లేకుండా గౌరవప్రదంగా అమ్మే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 20 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్రంలోనూ కాంగ్రెస్ ఉండాలని.. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికలలో ఓట్లు అడిగే నైతిక అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు లేదని జూపల్లి విమర్శించారు.



## ఉమెన్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ బేగంపేటలో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్స్ డే వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.2001 సంవత్సరంలో సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం క్రింద పి. వినయ్ లామర్ ఈ సంస్థను స్థాపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఒక మంచి సామాజికసాంస్కృతిక సంస్థ అని అన్నారు. మహిళా సాధికారత కింద ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన మహిళలను అభినందిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది.మహిళా సాధికారత కోసం మహిళల అభ్యున్నతికి సహకారం అందించడానికి ఈరోజు మమ్మల్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆహ్వానించినదుకు చాలా సంతోషిస్తున్నాం.

యువ తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా, మంచి మహిళా సాధకులను అభినందిస్తూ, ప్రతి సంవత్సరం మీరు చేస్తున్న సేవలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జీవితంలో మరెన్నో చెయ్యాలని కోరుకుంటున్నాము. మా కోడలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు అక్కడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బిజీ గా ఉన్నందున రాలేకపోయారూ, వచ్చే సంవత్సరం కచ్చితంగా మేము ఇద్దరం పాల్గొనేలాగా చూసుకుంటాం

# 6న ఢిల్లీకి తరలి రండి

మొదటిపేజీ తరువాయి

దల్లేవాల్ మాట్లాడారు. ఈ నెల 10న రైతులు దేశవ్యాప్తంగా నాలుగు గంటల పాటు రైల్‌రోకో నిర్వహించాలని పిలుపునిచ్చారు. డిమాండ్ల సాధనకు రైతులు ఇప్పటివరకు చేస్తున్న ఆందోళనను తామున్న ప్రదేశం నుంచే కొనసాగిస్తూ మరింత ఉద్ధృతం చేయాలన్నారు. ఢిల్లీ చలో మార్చ్‌ని మరింత వ్యాప్తి చేయాలని కిసాన్ మజ్దూర్ మోర్చా పిలుపునిచ్చింది.

ఈ సందర్భంగా శంభు, ఖనౌరి సరిహద్దు ప్రాంతాల్లో ఆందోళన చేస్తున్న పంజాబ్, హర్యానా రైతులకు రెండు సంఘాలు మద్దతు ప్రకటిస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు, రైతు కూలీలు ఈ నెల 6న ఢిల్లీకి చేరుకుని రైతుల డిమాండ్లపై నినదించాలని పిలుపునిచ్చాయి. ట్రాక్టర్ ట్రాలీలు, ఇతర వాహనాల ద్వారా ఢిల్లీకి చేరుకోలేని ఇతర రాష్ట్రాల రైతులు రైలు, ఇతర మార్గాల ద్వారా చేరుకోవాలని నేతలు సూచించారు. దీనివల్ల ట్రాక్టర్, ట్రాలీల ప్రవేశానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోయినా పర్వాలేదని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి మార్చి 10న మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు దేశ వ్యాప్తంగా రైల్‌రోకోలు నిర్వహించాలన్నారు. పంజాబ్‌లోని పంచాయతీలన్నీ రైతుల ఆందోళనకు తీర్మానం చేయాలని, ప్రతి గ్రామం నుంచి ఒక ట్రాక్టర్ ట్రాలీ ఆందోళన జరుగుతున్న బోర్డర్ పాయింట్‌కు పంపాలని వారు కోరారు.

# పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో
# ఆనందం చూస్తున్నం

మొదటిపేజీ తరువాయి

వ్యక్తంచేసిన లబ్ధిదారులు గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏకరువుపెట్టారు. గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్తు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు.

గృహజ్యోతి లబ్ధిదారులైన వి. కోటమ్మ, షబానాలను.. ఇంతకు ముందు కరెంటు బిల్లు ఎంత వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి అడగగా.. గతంలో తాము రూ. 700 నుంచి రూ. 1000 రూపాయల దాక కరెంటు బిల్లులు చెల్లించేవారమని ఇప్పుడు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేకపోవడం సంతోషం కలిగిస్తుందని మంత్రికి వివరించారు. అంతేకాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూస్తున్నామని లబ్ధిదారులు తమ సంబరాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియజేశారు.

అనంతరం తిప్పర్తి, కనగల్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వాడుకుంటున్న అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లుల మాఫీ చేశామని, 500 రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని యుద్ధప్రతిపాదికన చేపట్టనున్నామని ఆయన తెలిపారు. సొంత స్థలం ఉన్న అర్హులకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గానికి మూడు నుంచి ఐదువేల ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

కనగల్ లో జరిగిన సమావేశంలో.. మీరు పండగలకు, పెండ్లిళ్లకు పోయినప్పుడు బస్సుల్లో టికెట్ తీసుకుంటున్నారా అని మహిళల్ని అడగగా... లేదని వారు బదులిచ్చారు. రాష్ట్రంలో మహిళలంతా ఎలాంటి ఛార్జీలు చెల్లించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్తు ద్వారా ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించామని, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా వంటింటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచుకుంటుందని మంత్రి తెలిపారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని,

ఇవేకాదు, రాబోయే రోజుల్లో ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని చేర్చుతామని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలకు ఇవేవి మింగుడు పడటం లేదని.. లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అందించే ఉచిత విద్యుత్తు వెలుగుల్లోని ఆత్మీయతను ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఆయన తేల్చిచెప్పారు. రాబోయే ఇరవై యేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు.

అంతకు ముందు నల్గొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

**పల్స్ పోలియో మస్ట్**

5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు . ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో



ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద,, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మొగోడే దొరకలేదా..?

మొదటిపేజీ తరువాయి

ఏదో ఓ అంశంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ.. వార్తల్లో నిలిచే రాజాసింగ్.. ఇప్పుడు ఈ తొలిజాబితాపై కూడా సొంత పార్టీపైనే ఘాటు కామెంట్లు చేసినట్టుగా తెలుస్తోంది.

**బీజేఎల్పీ నేతగా ఎన్నుకోనందుకేనా?**

హైదరాబాద్ పార్లమెంట్ స్థానం ఆశించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీ అధిష్ఠానం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయించేందుకు మొగోడే దొరకలేదా..? అంటూ బీజేపీ అధిష్ఠానంపై ఘాటు వ్యాఖ్యలు చేసినట్టుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. ఇప్పటికీ పార్టీలో చేరని మాధవీలతకు సీటు కేటాయించడంపై.. ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీలో బీజేఎల్పీ నేతగా అవకాశం దక్కకపోవడంతో.. ఇప్పటికే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు వార్తలు వస్తున్న క్రమంలో.. విజయ సంకల్ప యాత్రలోనూ పాల్గొనకపోవటం ఆ వార్తలకు బలం చేకూరుస్తుంది. అయితే.. విజయ సంకల్ప యాత్రలో పాల్గొనటం గురించి మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా.. "అంటే ఎంటీ" అని సెటైర్లు వేసినట్టు ప్రచారం సాగుతోంది.

**మురళీధర్ రావు తీవ్ర అసంతృప్తి**

మరోవైపు మల్కాజిగిరి స్థానం నుంచి ఈటల రాజేందర్‌కు అవకాశం ఇవ్వగా.. ఆ స్థానాన్ని ఆశించిన సీనియర్ నేత మురళీధర్ రావు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. త్వరలోనే తన అనుచరులతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానంటూ సంచలన ట్వీట్



కూడా చేయటం గమనార్హం. ఇక.. నాగర్ కర్నూల్ ఎంపీ స్థానాన్ని ఆశించిన బంగారు శ్రుతికి కూడా నిరాశే ఎదురైంది. ఆమె కూడా మొదటి జాబితా పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. జహీరాబాద్ స్థానం నుంచి బీఆర్ఎస్ నుంచి వచ్చిన బీబీ పాటిల్‌కు ఛాన్స్ ఇవ్వగా.. ఆ స్థానాన్ని ఆశించిన ఆలె నరేంద్ర కుమారుడు ఆలె భాస్కర్, మాజీమంత్రి బాగారెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం.




# మనోళ్లు ఢిల్లీలో సత్తాచాటాలి

మొదటిపేజీ తరువాయి

వాళ్లు రాజకీయాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదు. ఈరోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తింపునకు, దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు, ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనకరం కాదు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి రాణించాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమీలో తెలుగువారి పాత్ర ఎలా ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి.

**అధికారిక నిర్ణయాల్లో మన భాగస్వామ్యం ఉండాలి..**

దేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడే భాష తెలుగు. జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు.. రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలి. అధికారిక నిర్ణయాల్లో మనం భాగస్వాములుగా ఉండాలి. గతంలో రాష్ట్రపతి పదవి ఉత్తర భారత దేశానికి ఇస్తే.. ప్రధాన మంత్రి పదవి దక్షిణాదికి ఉండేది. ఎప్పుడూ సమతూకం పాటించే వారు. కీలకమైన మొదటి అయిదు శాఖల్లో మూడింటికి కచ్చితంగా దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించే వారు. కానీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. దీనికి కారణం, పరిష్కారాలపై అనుభవజ్ఞులు ఆలోచన చేయాల్సిన అవసరముంది.

**రాష్ట్రాలుగా విడిపోయినా.. కలిసి ముందుకెళ్దాం**

జాతీయ విషయాలు వచ్చినప్పుడు ఎలాంటి ఆలోచన చేయాలి, ప్రాంతీయ అంశాలు వచ్చినప్పుడు ఏ విధమైన నిర్ణయాలు తీసుకోవాలనే విచక్షణ ఉండాలి. పీవీ నరసింహారావుకు దేశ ప్రధానిగా అవకాశం వచ్చినప్పుడు నంద్యాలలో పోటీ చేస్తే.. ఆ నాడు తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్టీఆర్ పోటీ పెట్టలేదు. ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. మంచి సంప్రదాయాలను పాటించేందుకు, గౌరవించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్రాలుగా విడిపోయినా.. తెలుగువారిగా కలిసి ఉందాం. అభివృద్ధిని మన ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉంది. అనుభవజ్ఞులైన అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుంది'' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# దోమల ఆవాసంగా పెద్ద చెరువు కాలువ

- **నిర్లక్ష్యంగా ప్రత్యేక అధికారి**
- **టీఆర్ఎస్ నాయకులు విద్యాసాగర్**
- **గ్రామస్తుడు బిక్కి శ్రీనాథ్**



**నూతనకల్ విశాలభారతి:** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ పెద్ద చెరువు కి వెళ్లే ప్రధాన కాలువ గ్రామం మధ్య నుండి వెళుతుంది .కాలువ పూడిక తీయకపోవడం తో నీరు నిలిచి దోమలకు ఆవసాగా మరి గ్రామప్రజాలు విష జ్వరాల బారిన పడుతున్నారు.అంతే కాకుండా కాలువ పూర్తిగా కంపచెట్లతో నిండిపోయి నీరు వెళ్లకుండా అక్కడే నిలిచిపోతున్నాయి. నీరు నిలవడంతో దుర్గంధ వాసన వస్తుండడంతో అటుగా వెళుతున్న గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పైగా ముత్యాలమ్మ గుడి కి వెళ్లే ప్రధాన మార్గం ఈ కాలువ వెంటే ఉండడంతో భక్తులు దుర్వాసన భరించలేక అసౌకర్యానికి గురవుతున్నారు .అధికారులు స్పందించి వెంటనే చెట్లను తొలగించి కాలువలో పుడుక తీయించాలని గ్రామస్తులు, టీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి విద్యాసాగర్ కోరుతున్నారు.

### దోమల మందు పిచికారి చేయించాలి

కాలవ నిండా మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు బెడద ఎక్కువగా ఉంది వెంటనే ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించాలి



–గ్రామస్తుడు బిక్కి శ్రీనాథ్

### ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

ప్రత్యేక అధికారులు గ్రామ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో కాలువల్లో మురుగు నీరు నిలిచిపోతుంది. గ్రామంలో ఒక్కసారి కూడా దోమల మందు కొట్టించడం లేదు అధికారులు చొరవ తీసుకొని దోమల మందు కొట్టించాలి కాలువ పూడిక తీయించాలి.



–విద్యాసాగర్ టిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి

# సైన్స్ ఫెయిర్ తో చిన్నారుల సృజనాత్మకత వెలికి

- **కేంబ్రిడ్జ్ స్కూల్ సైన్స్ ఫెయిర్**
- **పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సైన్స్ ఫెయిర్ తో చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం,చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న కేం బ్రిడ్జి స్కూల్ యాజమాన్యం కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని కేంబ్రిడ్జి స్కూల్ యాజమాన్యం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని స్కూల్ విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను పరిశీలించి వారిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు,నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీతత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు.విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలలలోని విద్యార్థులు విజ్ఞాన,లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయన్నారు.ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదిక గా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరుల తో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందన్నారు.

# సచివాలయం తాకట్టుపెట్టి అప్పులా..?

- సీఎం జగన్ మీద చంద్రబాబు ఫైర్
- సచివాలయం తాకట్టుపెట్టి అప్పులు తేవడం ఏంటంటూ ట్వీట్
- తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించారన్న చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్ మీద మరోసారి విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా సీఎం మీద ఆరోపణలు చేశారు. సచివాలయాన్ని తాకట్టుపెట్టి అప్పులు తేవడం ఏమిటంటూ ప్రశ్నించారు. ఇది ఏపీకి చాలా అవమానం అంటూ సీఎం జగన్ తీరు మీద విరుచుకుపడ్డారు. జగన్ తాకట్టుపెట్టింది భవనాలను కాదు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.'రూ.370 కోట్లకు రాష్ట్ర పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడమేంటి? జగన్ తాకట్టు పెట్టింది భవనాలను కాదు.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని. ముఖ్యమంత్రి సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను నాశనం చేశారు. అసమర్థ, అహంకార పాలనలో ఏం కోల్పోతున్నామో ఆలోచించాలి' అని చంద్రబాబు ట్వీట్ చేశారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం ఏపీ ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. జగన్ తెస్తున్న అప్పులను చూసి ఆర్థికవేత్తలకు, మేధావులకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందంటూ విమర్శించారు.. రాష్ట్రాన్ని 12న్నర లక్షల కోట్ల అప్పులపాలు చేసిన సీఎం జగన్.. ఇప్పుడు ఏకంగా సచివాలయాన్నే తాకట్టు పెట్టారన్న వార్త చూసి ఉదయాన్నే షాక్ తిన్నానని చెప్పారు. దీనికి వైసీపీ మేధావులు ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఎంత సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ శ్రీలంక తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదన్న లోకేష్.. ఇప్పుడు మన రాష్ట్రాన్ని శ్రీలంకతో పోల్చడం కూడా కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. ఇంత కంటే దిగజారలేరు అని అనుకున్న ప్రతిసారీ జగన్ మరో మెట్టు జారిపోతున్నారన్న నారా లోకేష్.. ఇలాంటి వారిని ఏమనాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పరువును అంతర్జాతీయస్థాయిలో మంటగలుపుతున్న ఈ సీఎంను ఏమనాలో, ఎవరితో పోల్చాలో మాటలు రావడం లేదని సెటైర్లు వేశారు.

# విద్యార్థులకు ఫ్రీ ల్యాప్ టాప్

- విద్యారంగంలో అనేక మార్పులు
- 30 వేల విలువ చేసే ల్యాప్ టాప్స్ పంపిణీ
- ఈ సర్టిఫికేట్స్ కెట్స్ ఉండాలి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మొదటిసారి అధికారంలోకి సీఎం జగన్ ప్రభుత్వం ఇతర రంగాలతో పోలిస్తే విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇంగ్లీష్ మీడియాం, డిజిటల్ తరగతులు, గోరు ముద్ద లాంటి పథకాలతో గవర్నమెంట్ బళ్లను ఉన్నతంగా తీర్చిదిద్దారు. అయితే చాలా ప్రభుత్వ బడుల్లో డిజిటల్ క్లాసులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జగన్ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా ఫ్రీ ల్యాప్ టాప్స్ అందించాలని నిర్ణయించుకుంది. 30 వేల విలువ చేసే ల్యాప్ టాప్స్ అందించనున్నారు. ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న దృష్టి లోపం, వికలాంగుల విద్యార్థులకు రూ.30,000/ చొప్పున ఏపీటీఎస్ నుంచి రూ.60,000/ విలువైన 200 నోస్ ల్యాప్ టాప్ లను కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. వినికిడి లోపం ఉన్న (స్పీచ్ డిఫార్మెన్స్, ఆర్థోపెడికల్ ఛాలెంజ్డ్) విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ ట్యాప్స్ అందించాలని ప్రతిపాదించారు. అయితే తల్లిదండ్రులు నెలవారీ ఆదాయం రూ.15,000 అంతకంటే ఎక్కువగా ఉంటే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూ.20,000 డబ్బులు చెల్లించి కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. 03 డిసెంబర్ 2009న డబ్ల్యుసిడిఎ, ఎస్సీ డిపార్ట్ మెంట్ GO.Ms 395 ప్రకారం విద్యార్థులు, పిజి, ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న వ్యక్తులు, ప్రస్తుతం తరగతి చదువుతున్న గుర్తింపు పొందిన ప్రసిద్ధ పాఠశాల / కళాశాల నుండి బోనఫైడ్ సర్టిఫికేట్ సమర్పించాలి. డబుల్ క్లెయిమ్ లు/తప్పుడు క్లెయిమ్ లను నివారించడం కొరకు డిపార్ట్ మెంట్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ లు/డిస్ట్రిక్ట్ మేనేజర్ లు ల్యాప్ టాప్ కొరకు లబ్ధిదారుల రికార్డులను మెయింటైన్ చేయాలి. ప్రతి విద్యార్థి తాను చదువుతున్న పాఠశాల/కళాశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికేట్, పేరెంట్స్ ఇన్ కమ్ సర్టిఫికేట్, సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, సెల్ నెంబరు మొదలైనవి సమర్పించాల్సి ఉంటుంది.

# ఆస్తికోసం తల్లిదండ్రులను చితకబాదాడు

- అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఘటన
- విచక్షణ రహితంగా దాడి
- రెండు ఎకరాల పొలం విషయంలో వివాదం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం అని గురువులు బోధిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలకు చదువులు చెప్పించి పెంచుతారు. తనకు తినడానికి ఏమిలేకపోయినా తన పిల్లలకు ఉంటే చాలు అనుకునే తల్లిదండ్రులను నిత్యం చూస్తూ ఉంటాం. పిల్లల భవిష్యత్ కోసం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి వారిని పెంచి పెద్దచేస్తుంటారు. కానీ కొందరు బిడ్డలు మానవత్వం మర్చిపోయి..తల్లిదండ్రులపై దారుణాలకు తెగబడుతున్నారు. ఆస్తుల కోసం కనిపెంచిన అమ్మానాన్నలపై దాడులకు తెగబడుతున్నారు. కొన్ని సందర్భాల్లో వారిని చంపేందుకు కూడా వెనకాడటం లేదు. పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలు..తమ పేగులనే కత్తులతో పొడిచేస్తుంటే.. నిస్సహాయ స్థితిలో ప్రాణాలు కోల్పోతున్న తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం నీరుగుట్టి వారిపల్లెలో ఓ కుమారుడు తన తల్లిదండ్రుల పట్ల పశువులా ప్రవర్తించాడు. తల్లిదండ్రులపై పట్ల మానవత్వం లేకుండా ఆ కొడుకు మృగంలా వ్యవహరించాడు. ఆస్తికోసం నడిరోడ్డుపై తల్లిదండ్రులను ఆ కసాయి కొడుకు చితకబాదాడు. ఎత్తుకుని పెంచిన తల్లి గుండెలపైనే కాలితో తన్నాడు. తనను కొట్టవద్దని ఆ తల్లి వేడుకుంటూ దండం పెడుతున్నా ఆ కసాయి కొడుకు కనికరించలేదు. కసాయి కొడుకు దెబ్బలకు వృద్ధ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. అంతేకాక మరింత రెచ్చిపోయి.. ఆ మాతృమూర్తిపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. వృద్ధ దంపతులు వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మలకు ఇద్దరు కుమారులు కాగా...రెండు ఎకరాల పొలం మరో కుమారుడికి రాస్తావా అంటూ తల్లిదండ్రులపై దాష్టీకం చూపించాడు కుమారుడు శ్రీనివాసులు రెడ్డి. బూతులు తిడుతూ సోదరుడికి భూమి ఎలా రాశారంటూ తల్లిని ఈడ్చుకుంటూ కెళ్లాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఘటనకు పాల్పడిన వ్యక్తిపై వీడు మనిషేనా అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి కొడుకులు పుట్టొందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మూడు జిల్లాలకు రైల్వేశాఖ శుభవార్త

- ఉత్తరాంధ్ర ప్రజలకు గుడ్‌న్యూస్
- ఆ ప్యాసింజర్ బ్రహ్మపుర వరకు
- షెడ్యూల కూడా వచ్చేసింది



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఉత్తరాంధ్రవాసులకు రైల్వేశాఖ శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ పలాస విశాఖ (08532/08531) ప్రత్యేక పాసింజర్ రైలును బ్రహ్మపుర వరకు పొడిగించినట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. విశాఖ బ్రహ్మపుర (08532) పాసింజర్ రైలు ఈనెల 3 నుంచి ప్రతి రోజు సాయంత్రం 5.45గంటలకు విశాఖ నుంచి బయలుదేరి రాత్రి 11.10గంటలకు బ్రహ్మపుర చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో బ్రహ్మపుర విశాఖ (08531) పాసింజర్ ఈనెల 4వ తేదీ నుంచి ప్రతిరోజు తెల్లవారుజామున 3.30గంటలకు బ్రహ్మపురలో బయలుదేరి ఉదయం 9.20గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. ఈ రైలు 14 జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు, 2 సెకండ్ క్లాస్ దివ్యాంగజన్ బోగీలతో నడుస్తుందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి విశాఖ వెళ్లి వచ్చేందుకు వీలుగా పాసింజర్ రైలు లేకపోవడంతో జనాలు ఇబ్బందిపడుతున్నారు. అలాగే కిడ్నీ బాధితులు వేకువజామున బస్సుల్లో వెళ్లేందుకు ఆర్థికంగా భారంగా మారింది. అందుకే పలాస పాసింజర్ రైలును ఈ నెల 3 నుంచి బ్రహ్మపుర వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్యాసింజర్ రైలును బ్రహ్మపుర వరకు పొడిగించేందుకు తనవంతుగా కృషిచేసిన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో పాటుగా రైల్వే అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలి

- మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాల్సిందే
- హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు
- కేంద్రాన్ని ఆదేశించాలంటూ పిల్ దాఖలు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీ, తెలంగాణ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించాలంటూ ఏపీ హైకోర్టులో పిల్ దాఖలైంది. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరో పదేళ్లు కొనసాగించేలా కేంద్రాన్ని ఆదేశించాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించే విషయమై కేంద్ర హోంశాఖ కార్యదర్శిని ఆదేశించాలని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్ కుమార్ ఈ పిల్ దాఖలు చేశారు. ఏపీ విభజన చట్టం ప్రకారం 2024 జూన్ రెండో తేదీ వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. అయితే ఈ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పిటిషనర్ ఈ పిల్ దాఖలు చేశారు. ఏపీ విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఆస్తులు, అప్పుల పంపిణీ పూర్తి కాలేదన్న పిటిషనర్.. అలాగే తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న కంపెనీలు, కార్పొరేషన్ల విభజన ప్రక్రియ పూర్తికాలేదని కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో మరో పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరారు. అలాగే ఏపీ విభజన చట్ట నిబంధనలను కేంద్ర హోంశాఖ అమలుచేయకపోవడాన్ని రాజ్యాంగ, చట్టవిరుద్ధమైన చర్యగా ప్రకటించాలని హైకోర్టును కోరారు. కేంద్రం అనుసరించిన అశాస్త్రీయ విధానాల కారణంగా పదేళ్లు గడిచినా కూడా.. ఏపీకి రాజధాని లేకుండా పోయిందని పిటిషనర్ తన పిల్‌లో పేర్కొన్నారు. విభజన చట్టం అమల్లో తలెత్తిన సమస్యల పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకోకపోవటంతో రెండురాష్ట్రాల మధ్య వివాదాలు కోర్టులకు చేరుతున్నాయన్నారు. అలాగే రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల విభజన కూడా వివాదాలకు దారితీసిందని హైకోర్టుకు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడే ఆస్తులు, అప్పులు విభజన జరగాలనీ.. లేకపోతే చట్టపరంగా ఏపీకి దక్కాల్సిన ప్రయోజనాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు.

# క్రికెట్ చూస్తూ రైలును నడిపిన లోకో పైలెట్

- కంటకాపల్లి రైలు ప్రమాదంలో సంచలన విషయాలు
- ఫోన్‌లో క్రికెట్ చూస్తూ రైలును నడిపిన లోకో పైలెట్, అసిస్టెంట్ లోకో పైలెట్
- కీలక వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రైళ్లోని ప్రయాణికులకు సురక్షితంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత వారిది. వారి చేతుల్లో వందల మంది ప్రాణాలు ఉన్న సమయమది. కానీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విధుల్లో బాధ్యత మరిచి ప్రవర్తించారు. ఫలితం 14 కుటుంబాల్లో గుండెకోత. 50 మందికి గాయాలు. గతేడాది విజయనగరం జిల్లా కంటకాపల్లి జంక్షన్ వద్ద రెండు రైళ్లు పరస్పరం ఢీకొన్న ఘటనలో ప్రమాదానికి గల కారణాలను రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైల్వేశాఖలో ప్రయాణికుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను వివరించిన అశ్వినీ వైష్ణవ్.. ఈ క్రమంలోనే కంటకాపల్లి రైలు ప్రమాద ఘటనను ప్రస్తావించారు. ప్రమాదానికి గల కారణాలను వెల్లడించారు. ఈ ప్రమాదానికి లోకో పైలెట్ల నిర్లక్ష్యమే కారణమని మంత్రి వివరించారు. ప్రమాద సమయంలో పలాస ప్యాసింజర్ రైలులోని ఇద్దరు లోకో పైలెట్లు రైలు నడుపుతూ క్రికెట్ చూశారని చెప్పారు. డ్రైవింగ్ మీద పరధ్యానంగా ఉండి సెల్‌ఫోన్‌లో క్రికెట్ చూస్తూ ఉండిపోయినట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆ ఘటన తర్వాత లోకో పైలెట్లను నిత్యం పర్యవేక్షించేలా కొత్త వ్యవస్థను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇక ఈ ప్రమాదానికి కారణమైన లోకో పైలెట్, అసిస్టెంట్ లోకో పైలెట్ మీద చర్యలు కూడా తీసుకున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. అక్టోబర్ 29వ తేదీ 2023లో విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగి ఉంది. అయితే ఇదే సమయంలో వెనుక నుంచి వచ్చిన విశాఖపట్నం పలాస ప్యాసింజర్.. రాయగడ ప్యాసింజర్ రైలును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో 14 మంది చనిపోగా.. 50 మంది వరకూ గాయపడ్డారు. అయితే ఈ ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని యాక్సిడెంట్ మీద దర్యాప్తు జరిపిన కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ అధికారులు తేల్చారు. ప్రమాదంపై రైల్వే బోర్డుకు నివేదికను అందజేశారు.

# ఆస్తికోసం తల్లిదండ్రులను చితకబాదాడు

- అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఘటన
- విచక్షణ రహితంగా దాడి
- రెండు ఎకరాల పొలం విషయంలో వివాదం




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం అని గురువులు బోధిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలకు చదువులు చెప్పించి పెంచుతారు. తనకు తినడానికి ఏమిలేకపోయినా తన పిల్లలకు ఉంటే చాలు అనుకునే తల్లిదండ్రులను నిత్యం చూస్తూ ఉంటాం. పిల్లల భవిష్యత్ కోసం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి వారిని పెంచి పెద్దచేస్తుంటారు. కానీ కొందరు బిడ్డలు మానవత్వం మర్చిపోయి..తల్లిదండ్రులపై దారుణాలకు తెగబడుతున్నారు. ఆస్తుల కోసం కనిపెంచిన అమ్మానాన్నలపై దాడులకు తెగబడుతున్నారు. కొన్ని సందర్భాల్లో వారిని చంపేందుకు కూడా వెనకాడటం లేదు. పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలు..తమ పేగులనే కత్తులతో పొడిచేస్తుంటే.. నిస్సహాయ స్థితిలో ప్రాణాలు కోల్పోతున్న తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం నీరుగుట్టివారిపల్లెలో ఓ కుమారుడు తన తల్లిదండ్రుల పట్ల పశువులా ప్రవర్తించాడు. తల్లిదండ్రులపై పట్ల మానవత్వం లేకుండా ఆ కొడుకు మృగంలా వ్యవహరించాడు. ఆస్తికోసం నడిరోడ్డుపై తల్లిదండ్రులను ఆ కసాయి కొడుకు చితకబాదాడు. ఎత్తుకుని పెంచిన తల్లి గుండెలపైనే కాలితో తన్నాడు. తనను కొట్టవద్దని ఆ తల్లి వేడుకుంటూ దండం పెడుతున్నా ఆ కసాయి కొడుకు కనికరించలేదు. కసాయి కొడుకు దెబ్బలకు వృద్ధ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. అంతేకాక మరింత రెచ్చిపోయి.. ఆ మాతృమూర్తిపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. వృద్ధ దంపతులు వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మలకు ఇద్దరు కుమారులు కాగా...రెండు ఎకరాల పొలం మరో కుమారుడికి రాస్తావా అంటూ తల్లిదండ్రులపై దాష్టీకం చూపించాడు కుమారుడు శ్రీనివాసులు రెడ్డి. బూతులు తిడుతూ సోదరుడికి భూమి ఎలా రాశారంటూ తల్లిని ఈడ్చుకుంటూ కెళ్లాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఘటనకు పాల్పడిన వ్యక్తిపై వీడు మనిషేనా అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి కొడుకులు పుట్టొందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోటీ నుంచి తప్పుకుంటున్నా

- మహాసేన రాజేష్ ప్రకటన
- ఆయనకు వ్యతిరేకంగా హిందూ సంఘాలు, టీడీపీ, జనసేన శ్రేణులు నిరసన
- తీసోషల్ మీడియాలో భావోద్వేగమైన పోస్ట్

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ జనసేన కలిసి 99 మంది అభ్యర్థులతో విడుదల చేసిన తొలి జాబితాలో ఒక అభ్యర్థి తప్పుకున్నారు. తొలి జాబితాలోనే టికెట్ దక్కించుకొని వార్తల్లో ప్రముఖంగా నిలిచిన మహాసేన రాజేష్ (సరిపెల్ల రాజేష్) సంచలన ప్రకటన చేశారు. పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియో వైరల్ అవుతోంది. సామాన్యుడికి అవకాశం రాగానే వ్యవస్థ మొత్తం తనకు వ్యతిరేకంగా ఏకమైందని, కులరక్కసి చేతిలో బలైపోయానని రాజేష్ వ్యాఖ్యానించారు. తన వల్ల పార్టీకి చెడ్డపేరు రావొద్దనే ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. బలహీనవర్గాల తరపున గొంతుక వినిపిస్తుంటే.. తనపై జరుగుతున్న దాడిని గమనించాలని ఎస్సీ వర్గాలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. టీడీపీ తొలి జాబితాలోనే పి. గన్నవరం (కోనసీమ జిల్లా) అభ్యర్థిగా రాజేష్‌ను ప్రకటించారు. రాజేష్‌కు టికెట్ కేటాయించిన మరుక్షణం నుంచే హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. గతంలో సోషల్ మీడియా వేదికగా రాజేష్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ నిరసనలకు దిగాయి. అటు పి. గన్నవరం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన శ్రేణుల నుంచి రాజేష్ అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. రాజేష్‌కు టికెట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు జరిగాయి. మహాసేన రాజేష్‌ను అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం అంబాజీపేటలో జరిగిన టీడీపీ సమన్వయ సమావేశంలో జనసేన కార్యకర్తలు రచ్చ రచ్చ చేశారు.మహాసేన రాజేష్‌కు పి.గన్నవరం టికెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ బ్రాహ్మణ సంఘ నాయకులు శుక్రవారం (మార్చి 1) విశాఖపట్నంలోని టీడీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. రాజేష్‌కు టికెట్ ఇవ్వడం అంటే బ్రాహ్మణులను టీడీపీ అవమానించినట్లేనని పేర్కొన్నారు.

# కమలం క్యాడర్‌లో కొత్త కన్ఫ్యూజన్

- ఒంటరి పోరు తప్పదా..?
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక లక్ష్యంగా సమావేశం
- 14 జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** బీజేపీలో పొత్తు వ్యవహారం గందరగోళానికి గురి చేస్తోంది. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక లక్ష్యంగా జరిగిన తొలిరోజు సమావేశంలో పొత్తు అంశంపై కొందరు బీజేపీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పొత్తు అంశంపై చర్చ జరిగిందని కొందరంటే.. పొత్తు వ్యవహారంపై అసలు చర్చే లేదని మరికొందరు చెప్పడం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. పొత్తు సంగతి పక్కనబెడితే.. అసలు చర్చ జరిగిందా.. లేదా?.. అనే అంశం కూడా కమలం పార్టీ క్యాడర్‌ను కన్ఫ్యూజ్ చేస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఏపీలో బీజేపీ దూకుడు పెంచుతోంది. పొత్తులతో సంబంధం లేకుండా అన్ని స్థానాల్లో పోటీ చేయడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అధ్యక్షతన విజయవాడ వేదికగా తొలిరోజు 14 జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఇవాళ మిగిలిన జిల్లాల నేతలతో మీటింగ్ ఉంటుంది. ఈ సమావేశాల్లో పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి స్క్రీనింగ్ చేస్తున్నారు నేతలు. ఇప్పటికే ఎన్నికల కోర్ కమిటీ, త్రి మెన్ కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఏపీ బీజేపీ అధినాయకత్వంతోపాటు జాతీయ నేతలతో కలిసి మరింత వడపోతలు చేస్తున్నారు.

అయితే.. ఈ సమావేశాల్లో పొత్తు అంశం సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. మొదటి రోజు సమావేశంలో పాల్గొన్న కొందరు బీజేపీ నేతలు పొత్తు అంశానికి సంబంధించి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం పార్టీలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోంది. పొత్తు అంశంపై అన్ని జిల్లాల ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతల నుంచి అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు బీజేపీ మాజీ రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్. పొత్తు ఉంటే పరిస్థితి ఏంటి?.. లేకపోతే ఎలా ఉంటుందనే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఏపీలో పార్టీ బలం, అభ్యర్థుల బలాబలాలపై చర్చించామన్నారు బీజేపీ మరో సీనియర్ నేత విష్ణుకుమార్‌రాజు. ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపిక, పొత్తు అంశాలపైనా ఫోకస్ చేసినట్లు చెప్పారు. ఇదిలావుంటే.. పొత్తుపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ. పొత్తు అంశంపై నేతల అభిప్రాయాలు వారి వ్యక్తిగతమేనని తేల్చి చెప్పారు. 25 పార్లమెంటు, 175 అసెంబ్లీ స్థానాల్లో ఎలా పోటీ చేయాలనేదానిపైనే దృష్టి సారించామని చెప్పడం ఆసక్తిగా మారింది.



# కెమెరా కోసం యువకుడిని చంపేశారు

- మధురవాడలో విషాదం
- కిడ్నాప్‌కు గురైన యువకుడు హత్య
- తీసుకెళ్లిన స్నేహితుడే హత్య చేసినట్లు గుర్తింపు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** విశాఖపట్నం మధురవాడలో విషాదం చోటుచేసుకుంది. కిడ్నాప్‌కు గురైన యువకుడు హత్యకు గురైనట్లు తేలింది. వివరాల్లోకి వెళ్తే.. బక్కన్న పాలెనికి చెందిన పోతిన సాయి విజయ్ పవన్ కళ్యాణ్ (23) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. ఈవెంట్స్‌కు ఫోటో షూట్లు చేస్తూ జీవిస్తుంటాడు. అయితే ఫిబ్రవరి 26వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో వెడ్డింగ్ షూట్ ఉందంటూ కొంతమంది వ్యక్తులు పవన్ కళ్యాణ్‌కు మెసేజ్ చేశారు. దీంతో ఇంటి నుంచి బయల్దేరి వెళ్లిన సాయి.. తిరిగి రాలేదు. దీంతో కంగారు పడిపోయిన అతని తల్లిదండ్రులు ఫిబ్రవరి 29న ఫోన్ చేశారు. ఫోన్ స్విచ్ ఆఫ్ అని రావటంతో పోలీసులను ఆశ్రయించారు. సాయి తల్లిదండ్రుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో సాయి పవన్ కళ్యాణ్ హత్యకు గురైనట్లు గుర్తించారు.వెడ్డింగ్ ఫోటో షాట్ ఉందంటూ ఫోన్ చేసిన షణ్ముక తేజ అనే యువకుడు సాయి పవన్ కళ్యాణ్‌ను హత్య చేసినట్లు గుర్తించారు. ఆన్‌లైన్‌లో సాయి పవన్ కళ్యాణ్‌కు షణ్ముక తేజ అనే ఫోటోగ్రాఫర్ ఇటీవల పరిచయం అయ్యాడు. సాయి వద్ద ఉన్న హై టెక్నాలజీ కెమెరాను ఎలాగైనా సొంతం చేసుకోవాలని భావించాడు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 26వ తేదీన వెడ్డింగ్ షూట్ ఉందంటూ సాయి పవన్ కళ్యాణ్‌కు సమాచారం ఇచ్చాడు షణ్ముక తేజ. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో పెద్ద ఈవెంట్ ఉంది.. నీ దగ్గర ఉన్న కెమెరాలతో షూట్ చేద్దామని అతనికి సూచించాడు. ఆ ఈవెంట్ చేస్తే సినిమాలలో అవకాశం వస్తుందని ఆశ చూపించాడు. దీంతో అతగాడి మాటలు నమ్మిన సాయి పవన్ కళ్యాణ్.. తన కెమెరాలు తీసుకుని ట్రైన్‌లో రాజమండ్రి చేరుకున్నాడు.ఇక రాజమండ్రిలో సాయి పవన్ కళ్యాణ్‌కు పికప్ చేసుకున్న షణ్మక తేజ.. అద్దెకు తీసుకున్న కారులో ఆలమూరు, రావులపాలెం ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. అయితే అప్పటికే వారిమీద అనుమానం వచ్చిన సాయి పవన్ కళ్యాణ్.. తప్పించుకునేందుకు అవకాశం లేకపోవటంతో కారును ఫోటో తీసి తన తల్లికి పంపించాడు. తెలియనివారితో వెడ్డింగ్ షూట్ కోసం వచ్చానని.. ఫోన్ పనిచేయకపోతే ఇంకో నంబర్‌కు ఫోన్ చేయాలంటూ తల్లికి సమాచారం ఇచ్చాడు. తర్వాత సాయి పవన్ కళ్యాణ్ ఫోన్ పనిచేయకపోవటంతో ఆందోళన చెందిన అతని తల్లిదండ్రులు పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు కాల్ డేటా ఆధారంగా షణ్ముక తేజ వెంట వెళ్లినట్లు గుర్తించారు. అతని ఇంటికి వెళ్లి విచారణ చేస్తే పరారీలో ఉన్నట్లు తేలింది. ఇదే సమయంలో అతనిలో గదిలో పవన్ కళ్యాణ్‌కు చెందిన కెమెరాలను పోలీసులు గుర్తించారు. అనంతరం షణ్మకకు విశాఖపట్నానికి చెందిన అమ్మాయితో ఫేస్‌బుక్ పరిచయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ అమ్మాయి ద్వారా షణ్ముకతో చాటింగ్ చేయించారు.. ఆమె మెసేజ్‌లకు షణ్ముక తేజ రిప్లై ఇవ్వటంతో.. నంబర్ ట్రేస్ చేసిన పోలీసులు సకాలంలో వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పోతిన విజయసాయి పవన్ కళ్యాణ్‌ను హత్య చేసినట్లు షణ్ముక అంగీకరించినట్లు తెలిసింది.



# పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో వాక్సినేషన్ చుక్కలు వేయించాలని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధూ ఆదర్శ్ రెడ్డి కోరారు. భారతీ నగర్ డివిజన్ ఎల్ఐజి కాలనీలో గల ఎల్ఐజి సొసైటీ ఆఫీస్ ప్రాంగణంలో పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎంఐజి, హెచ్ఐజి, బొంబాయ్ కాలనీలలో పల్స్ పోలియో కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు .ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు రామ్ బాబు, రాజలింగం, శామ్యూల్, బిడిఎల్ కాలనీ డైరెక్టర్ విట్టల్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు మహేష్, కొండల్, నరేష్, సిస్టర్ సరళ, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

**మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:**ఐదు సంవత్సరాల వయస్సు లోపు ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, బంగారు భవిష్యత్తు అందించాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి కోరారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో పోలియో చుక్కల మందు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమని బాలరాజు, కవిత శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి గోపాల్, నవనీత జగదీష్, బిజిలి రాజు, మాధవరెడ్డి, రాజేశ్వరి, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి,నల్ల మాధవరెడ్డి, శేఖర్, కలప్ప, మకాం మల్లేష్, తులసి రెడ్డి, లింగం గౌడ్ చౌటకూరి మైపాల్ రెడ్డి, ఆంజనేయులు, చౌటకురి సురేందర్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఇంచార్జి దీపా దాస్ మున్షీని కలిసిన నీలం మధు



**పటాన్ చెరు,విశాలభారతి:**తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఆదివారం హైదరాబాద్ లోని దీపా దాస్ మున్షీ నివాసంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా రానున్న మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కంకణ బద్ధుడినై పని చేస్తూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు.



# పోలియో రహిత సమాజానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:**చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తల్లిదండ్రులను కోరారు. ఆదివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చోట్ల పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్, ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీలో కాలనీ అసోసియేషన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాగృతి కాలనీ వాసులు స్వంత నిధులతో 30 లక్షల రూపాయలు తో నిర్మించిన కమ్యూనిటి హాల్ ను ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమని ,ఎంతో మందికి ఆదర్శమని,ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవనంను త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టారని కొనియాడారు. కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, అలాగే హాల్ లో సమావేశాలు, సభలు,చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని,ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తెచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి,శ్రీనివాస్,జాగృతి కాలనీ వాసులు రామ కృష్ణ, వాసు,చంద్రశేఖర్, రతన్, శ్రీనివాస్,అమర్,తేజ, తదితరులు పాల్గొన్నారు.





# అధునాతన సౌకర్యాలతో తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం నూతన భవనం

- రూ.10 కోట్లతో భవన నిర్మాణం
- అతి త్వరలో ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు(రామచంద్రపురం),విశాల భారతి:** ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా ప్రతి మున్సిపల్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో మున్సిపల్ కార్యాలయం భవనాలు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్



లలిత సోమిరెడ్డి తో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సహాయనిది పేదలకు వరం

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**శేరలింగంపల్లి,విశాలభారతి:**సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సుమారురూ.12,లక్షల 47వేల చెక్కులను వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి పంపిణీ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆయన నివాసంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సీఎం సహాయ నిది ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ,దొడ్ల రామాకృష్ణగౌడ్,కాశినాథ్ యాదవ్,చంద్రమోహన్ సాగర్, శ్రావణి రెడ్డి,అరవింద్, చిన్న ,సోమేశ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్, ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీలో కాలనీ అసోసియేషన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాగృతి కాలనీ వాసులు స్వంత నిధులతో 30 లక్షల రూపాయలు తో నిర్మించిన కమ్యూనిటి హాల్ ను ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమని,ఎంతో మందికి ఆదర్శమని,ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవనంను త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టారని కొనియాడారు.కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, అలాగే హాల్ లో సమావేశాలు, సభలు,చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని,ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తెచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి,శ్రీనివాస్,జాగృతి కాలనీ వాసులు రామ కృష్ణ, వాసు,చంద్రశేఖర్, రతన్, శ్రీనివాస్,అమర్,తేజ, తదితరులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు

**కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి,పోలియో మహమ్మారి నుండి మన చిన్నారులను కాపాడుకుందమని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఆదివారం పల్స్ పోలియో కేంద్రాలకు స్థానిక నాయకులతో కలసి వెళ్ళి పలువురు చిన్నారులకు ఆయన పల్స్ పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, ఏ చిన్నారి కూడా పోలియో భారిన పడకుండా ఉండాలంటే పల్స్ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు ప్రధమ కర్తవ్యంగా తమ చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించటం మర్చిపోవద్దని అన్నారు. పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని గుర్తు చేశారు. ఈ రోజు అలసత్వం మన బిడ్డల రేపటి భవిష్యత్తు చీకటి చేస్తుందని అన్నారు.కాబట్టి బిడ్డలకు సమయానికి టీకాలుతో పాటు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రూప రెడ్డి,డా రమేష్,మంగమ్మ,తిరుపతి యాదవ్,గిరిగౌడ్,యాదగిరి, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, మొహ్మద్ ఖాసీం,బాలకృష్ణ, శేఖర్ యాదవ్,షణ్ముఖ్, రమాదేవి,లక్ష్మి ప్రభ,సాహితీ, వేదాంషి,తదితరులు పాల్గొన్నారు.



# మన పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయిద్దాం

**సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ బస్తీ దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార డా. సత్యం శ్రీరంగం పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పుట్టిన నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు అందరూ కూడా వారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్నినిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు పాల్గొన్నారు.



# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**హఫీజ్ పేట్ డివిజన్,జనప్రియ నగర్ లోని సాయిబాబా ఆలయం,మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్.



## నీలిమ హైట్స్ కమిటీకి పూర్తి బాధ్యతలు

**మియాపూర్, విశాలభారతి:** నీలిమ హైట్స్ ఈరోజు జరిగిన జనరల్ బాడీ ఎలక్షన్లో 202425 కమిటీ సభ్యులుగా ప్రెసిడెంట్ శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ రమేష్ టీం విజయం సాధించారు. వీరు 2023 24, లో యునానిమస్ గా ఎన్నికయ్యారు. 2425 కు గానూ ఎలక్షన్ నిర్ణయించగా మళ్లీ ఆపోజిట్ టీం పై అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. గెలుపొందిన తర్వాత నీలిమ హైట్స్ నివాసితులు అందరూ వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలక్షన్ కమిటీ వీరికి ఈరోజున పూర్తి బాధ్యతలు అప్పగించారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**వనపర్తి, విశాల భారతి**: చిన్నారి పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత సమాజం నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా వనపర్తి పట్టణంలో 21వ వార్డులో కర్రెమ్మ గుడి దగ్గర ఉన్న కమిటీ హాల్ దగ్గర పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు అయన వేశారు. అలాగే మిగిలిన పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని వార్డులో ఉండే ప్రజలకు తెలియజేశారు. పోలియోపై విజయం సాధిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో 21వ వార్డుకు కాంగ్రెస్ నాయకులు ఆగుపోగు సూరి, ఆశా వర్కర్ నిర్మల, అంగన్వాడి టీచర్ డి లక్ష్మీ,ఆశ డి భాగ్య, GNM లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ సేవలు అమోఘం

■ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి:** లయన్స్ క్లబ్ సేవలు అమోఘం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూర్ టౌన్ లో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ సేవా సమన్వయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం అని, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనలను పొందుతున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అని అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో 30 ఏళ్ల కిందట రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్థాపించబడింది అని అన్నారు. నాడు 10 మందితో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 120 మందితో దూసుకుపోతుందని అన్నారు. మానవ జీవితానికి సార్ధకత ఉండాలని, ఆ సార్ధకత ప్రజా సేవలోనే ఉంటుందని అన్నారు. తనకు అలాంటి అదృష్టమే దక్కిందని ఎమ్మెల్యే అన్నారు. పాలకుర్తి ప్రజల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు, ముఖ్య నాయకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

■ మీ పెద్దాపురం కుమార స్వామి రజక
■ చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుపై హర్షం



**హైదరాబాద్, విశాలభారతి**: సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణలోని రజక జాతి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నము. రాష్ట్ర సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన నిర్మిస్తానని చెప్పడం జరిగింది. తెలంగాణలోని యోధులను అందర్నీ గుర్తించి ట్యాంక్ బండ్ పైన విగ్రహాలు ఏర్పాటు చేస్తానని చెప్పి నిన్న మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సభలో ప్రకటించడం చాలా శుభసూచకంగా భావిస్తూ తెలంగాణలో ఉన్న రజక జాతి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .



## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**స్టేషన్ ఘన్పూర్, విశాలభారతి:** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 1986 87 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మండల కేంద్రంలోని కె వి ఆర్ గార్డెన్స్ లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయత సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగి పోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు. అనంతరం వారికి విద్యా బోధన చేసిన మాధవరెడ్డి, కోదండపాణి, ఆదిలక్ష్మి, రాధా కిషన్ రావు, ఉపేందర్, రఘుపతిరావు, పి ఈ డి అను కుమార్, గురువులను పూలగుచ్ఛాలతో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కిషోర్, విష్ణు, రాజయ్య, సంపత్, ఎల్లయ్య, తుపానంద చారి, త్రివేణి, రఘురాం రాజమౌళి, దాదా మియా, నీలకట్టయ్య, వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, రాజేష్, రంగన్న, శ్రీనివాస్, నిజాం అలీ, గట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

■ కృషి పట్టుదల ఉంటే మనిషి సాధించలేనిది అంటూ ఏమీ లేదు
■ వారి తల్లిదండ్రులు సన్మానించిన బీఎస్పీ పార్టీ నాయకులు.



**తొర్రూర్ విశాలభారతి:** కృషి పట్టుదల ఉంటే మనిషి సాధించలేనిదంటూ ఏమీ లేదని బీఎస్పీ తోరూర్ మండల అధ్యక్షుడు దొంక రహీం అన్నారు. మండలంలోని చీకటయపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ మౌలానా షాహిన్ దంపతుల ముగ్గురు పిల్లలు ప్రభుత్వ ఉద్యోగా లు సాధించిన సందర్భంగా బి.ఎస్.పి పార్టీ నాయకులు ఆ దంపతులకు శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది. మహమద్ మౌలానా షాహిన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు, వారిలో పెద్ద కూతురు రేష్మ కు 2018 లో టీచర్ ఉద్యోగం వొచ్చింది. రెండో కూతురు రోషిణికి ఇటీవల విడుదల అయిన గురుకులం టిజిటి లో తెలుగు మరియూ సోషల్ కి ఎంపికయ్యారు. అలాగే గ్రూప్ 4 కి టాప్ ర్యాంక్ జాబితాలో నిలిచింది. మరియు కుమారుడు ఫెరోజ్ ఇటివల పోలీసు ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు దొంక రహీం మాట్లాడుతూ, ఒకే ఇంట్లో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం అభినందనీయం అన్నారు. వారి విజయానికి తల్లిదండ్రుల సపోర్టు మరియు పిల్లల కృషి పట్టుదల ఎంతగానో తోడ్పడ్డాయని అన్నారు. ఒకే ఇంట్లో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామంలోని అందరూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు పాల్గోనడం జరిగింది.

## సంక్షేమ ఫలాలు ఉద్యమకారులకు అందాలి

■ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్ల



**తొర్రూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ పట్టణ విశాంత్రి భవనం లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం సమావేశం మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు అధ్యక్ష్యంలో ఈ రోజు పాలకుర్తి నియోజక వర్గ ఆరు మండలాల తెలంగాణ ఉద్యమకారులు సమావేశామైన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు తెలంగాణ ఉద్యమ కారుల కు అందే విదం గా కృషి చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల లో తెలంగాణ ఉద్యమకారుల కు తగిన స్థానం,కల్పించాలని,పాలకుర్తి నియోజక వర్గము,తెలంగాణ అన్ని జిల్లాల లో నామినేటేడ్ పదవుల లో తెలంగాణ ఉద్యమకారుల కు ముందు అవకాశం కల్పించాలి.రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉద్యమకారుల కు ప్రతి ఉద్యమ కారుని గుర్తించి వారికి గౌరవ వేతనం కల్పించాలని తెలియచేశారు. కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు అల్లా బాబు,జి రమేష్, బి రెడ్యానాయక్, మంగళపల్లి నాగరాజు,ఎండి అమీర్,ఎంఎస్ గౌడ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.




## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చిట్యాల, విశాలభారతి:** సాగుకు నీళ్లు లేక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఐతరాజు నరసింహ, అవిశెట్టి శంకరయ్య, ఆరూరి శ్రీను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలంలోని ఆరేగుడెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘము రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పక్కనే పిల్లాయిపల్లి ఉన్న చుక్క నీరు లేక భూగర్భజలాలు అడుగంటి వేసవి కాలం రాకముందే పంట పొలాలు ఎండి పోవడం పాలకుల , అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని వారు అన్నారు. ఏవైపు పంటలకు రోగాలు వచ్చి పెట్టుబడులు మోయలేని భారంగా రైతులకు మారిందని, మరోవైపు నీరు లేక ఎండిపోయిన వరిని పశువుల మేతకు అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో లడే రాములు, సాపిడి ఆంజనేయులు, నరేష్,లక్ష్మమ్మ మెంటె కిష్టమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి రెండు ఉద్యోగాలకి ఎంపిక



**నల్లగొండ, విశాలభారతి:** చిన్నప్పటి నుంచి చదువులపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో డిగ్రీ, పీజీ, బిఈడి ఉన్నత విద్యను అభ్యసించిన జిల్లా విజయలక్ష్మి ఏక కాలంలో రెండు ఉద్యోగాల కు ఎంపికైంది. చిట్యాల మండలం గుండ్రాపల్లి గ్రామానికి చెందిన జిల్లా విజయలక్ష్మి నల్లగొండ పట్టణంలోని ఎన్ జి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బి కామ్, ఎంకామ్,నాగార్జున సాగర్ ప్రభుత్వ బిఈడి కాలేజీలో సోషల్ మెథడాలజీ ని అభ్యసించారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల నోటిఫికేషన్ లో ఉద్యోగం సాధించాలనే లక్ష్యం తో తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఇంటి వద్దనే పుస్తకాలతో కుస్తీ పట్టి గురుకుల జూనియర్ లెక్చరర్ (కామర్స్ ),టిజిటి (సోషల్) ఉద్యోగాలు సాధించారు. రెండు ఉద్యోగాలలో విజయం సాధించిన విజయలక్ష్మి ని గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.ఈనెల 4న హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకోనున్నారు



## పారిశుద్ధ్య కార్మికుడి పై దాడి చేయడం దుర్మార్గం

■ మహాజనసమితి భద్రాచలం మండలం అధ్యక్షులు గడ్డం సుజాత

**భద్రాచలం, విశాలభారతి**: గ్రామపంచాయతీలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న సరికొండ దుర్గారావు అనే కార్మికుడు పైన. అకారణంగా కొట్టి గాయపరిచిన వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహాజన సమితి భద్రాచలం మండల మహిళ అధ్యక్షులు గడ్డం సుజాత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజుపేట కాలనీలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో ఓ వ్యక్తి తోటి కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని అతని మాట వినకపోతే ఎంతటికైనా తెగిస్తున్నాడని అందులో భాగంగానే ఆయన మాట వినలేదని దుర్గారావుని కొట్టి గాయపరచడని సంఘటన స్థలం కి సంబంధిత అధికారులు రాకపోవడం సోషనీయమని దాని వెనక రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందని ఆమె మండిపడ్డారు పంచాయితీ కార్యాలయంలో కొంతమంది ఆధిపత్యం చాలా ఇస్తున్నారని వారి మాట వినకపోతే మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని కార్మికులు తమ దృష్టికి తీసుకు వచ్చారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి తీరు మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ఆమె హెచ్చరించారు జరిగిన సంఘటనకి అధికారులు కూడా బాధ్యత వహించాలని తక్షణమే గాయపరిచిన వ్యక్తి పైన అటెంప్ట్ మర్డర్ కేసును నమోదు చేయాలని ఆ వ్యక్తిని విధుల నుంచి బహిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలి

■ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి**: ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. ఆదివారం తొర్రూరు పట్టణంలోని పద్నాలుగు, రెండో వార్డుల్లో నిర్వహించిన పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో చుక్కలు వేయించడం ద్వారా చిన్నారులను అంగవైకల్యం నుంచి కాపాడవచ్చని అన్నారు. పోలియో చుక్కలు వేయించకపోతే పిల్లలు అంగవైకల్యం బారిన పడే ప్రమాదం ఉందని, దాని వల్ల వారి జీవితాలు దుర్భరంగా మారుతాయని అన్నారు. అందుకే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు టౌన్ అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నీ ప్రారంభించిన డీఎస్పీ

**తొర్రూరు, విశాలభారతి:** ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క మహాశివరాత్రి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించుకుని సుమారు 50 మంది ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సంతోషంగా పాల్గొని వాలీబాల్ గేమ్ తొర్రూరు డిఎస్పి కొండము పార్ధసారధి అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్, ఉపాధ్యక్షులు కొండము జనార్ధన్,ప్రధాన కార్యదర్శి దేవులపెల్లి శంకర్ కోశాధికారి తుమ్మల ఫణీంద్ర టోర్నమెంట్ నిర్వాహకులు ఆడెపురవి కుమార్, గుర్రం వెంకన్న, అప్పిడి వెంకట్ రెడ్డి, బాద యాకసాయి, అసోసియేషన్ సలహాదారులు ,సభ్యులు క్రీడా కారులు పాల్గొన్నారు.



## రెండు చుక్కలతో పోలియోను తరిమేద్దాం

■ పల్స్ పోలియో ప్రోగ్రాం ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. మండల పరిధిలోని మిర్యాల పి హెచ్ సి ఏరియా సెంటర్ ని డిప్యూటీ డిఎంహెచ్ఓ జి. చంద్రశేఖర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించి పోలియో మారిన పడకుండా కాపాడాలని సూచించారు. మండల కేంద్రంలో ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, పి.హెచ్.ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ,జ్యోతి,సరిత, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

■ ఎమ్మెల్యే వేముల
■ నూతన మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో హైదరాబాద్ వాస్తవ్యురాలు షాహిదా సయ్యద్ సహకారంతో నిర్మించిన మసీదు నీ ఎమ్మెల్యే వేముల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సమాజం శాంతియుతంగా ఉండాలంటే అన్ని వర్గాల ప్రజలు సమానమే అనే భావన ఉండాలన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేల ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. నియోజకర్గం లోని మైనార్టీలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించేందుకు చేయూతనిస్తానన్నారు. శివనేని గూడెం రోడ్డులోని ఈద్గా అభివృద్ధికి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని మైనార్టీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నల్లగొండ ముక్తి సిద్ది సాహెధ్, ముక్తి అబ్దుల్ సయ్యద్, నాయకులు ఎస్కే ఇబ్రహీం, జహంగీర్, కమురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# రాజకీయాల పట్ల ఆసక్తి లేదు

■ **ప్రముఖ సినీ హీరో సుమన్**

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రస్తుత రాజకీయాల పట్ల తనకు ఏలాంటి ఆసక్తి లేదని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని కరాటే ప్రోగ్రాములో పాల్గొని తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో సూర్యాపేటలోని రాజు గారి తోట కు విచ్చే శారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సం దర్భంగా విలేకరులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ విషయమై అడగగా తాను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కడ నుండి పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. పోటీపై వస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మవద్ద ని ఆయన చెప్పారు. ప్రస్తుతం కళామతల్లి సేవలోనే తరిస్తానని తెలిపారు. రాజకీయాల్లో చేరాలని ఆసక్తి కలిగినప్పుడు తెలియజేస్తానని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సుమన్ యువసేన సభ్యులు కర్నాటి రంగయ్య, గోపారపు రాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, బోనగిరి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

■ **ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**
■ **పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**



**నడిగూడెం, విశాలభారతి:** పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమమును నడిగూడెం రత్నవరం వల్లపురం గ్రామాలలో ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అనంతరం వారు మాట్లాడు తూ మార్చ్ 4,5 తేదీలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అన్ని గ్రామాలలో ఐదు సంవత్సరాల వయసు లోపు ఉన్న చిన్నారులకు వారి ఇంటి వద్దకే వచ్చి పోలియో చుక్కలు వేస్తారని చిన్నా రుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జలుబు, దగ్గు, అతిసారం, నీళ్ల విరోచనాలు, నీరసం లాంటివి ఉన్నా సరే పోలియో చుక్కలు వేసుకోవచ్చని అన్నారు. నడిగూడెంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, రత్నవరంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో కళావతి, విజయ్ కుమార్ మహేష్, కృష్ణమూర్తి, శైలజ , శ్రీదేవి, విజయ , కిరణ్, మహాలక్ష్మి రాధా అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, సవిత, ఆశా కార్యకర్తలు సైదమ్మ లక్ష్మి సునీత శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# నిండు ప్రాణాలకు రెండు చుక్కలు

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలు ఈరోజు ఫాల్స్ పోలియో కార్యక్రమం ని ర్వహించడం జరిగింది వాజేడు ప్రాథమిక కేంద్రాల్లో 31 సెంటర్లో తో పాటు గుట్ట ప్రాంతమైన పెనుగోలు పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలాలలోని ఈరోజు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలు 956 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది.



# అద్భుతంగా జయ సృష్టి వేడుకలు

■ **ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని జయ ఉన్నత పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2024 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు జయ సృష్టి లాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన వారికి శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత మరియు అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలు బయటకు ప్రదర్శిస్తారని, జాతీయ సంస్థలలో జయ విద్యార్థులు ప్రవేశం పొందడం పట్ల విద్యార్థులకు, ఉపాధ్యాయు లకు, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ ప్రదర్శనలో 796 నమూనాలు ప్ర దర్శించారు. ఇందులో అయోధ్య రామ మందిరం నమూనా అందరిని విశేషంగా ఆకట్టుకుంది. జయ సృష్టి ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా కొత్త కొత్త ఆలోచనలకు రూపం కల్పిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణు గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ,జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జనార్దన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పోలియో శాశ్వత నిర్మూలనకు ప్రభుత్వం కృషి

**నడిగూడెం, విశాలభారతి:** పోలియో మహమ్మారి శాశ్వత నిర్మూలనకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని నడిగూడెం ఎంపీటీసీ గుండు శ్రీను అన్నారు.ఆదివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పసి పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి చే స్తుందని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపా ధ్యక్షులు దున్న శ్రీను, పబ్బు వెంకటేష్, ఏఎన్ఎం లు మహేశ్వరి రాధా , అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, సవిత,ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి, సునీత, శ్రీలక్ష్మి ఆయా గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు మంత్రి కోమటిరెడ్డికి ఆహ్వానం

**శాలిగౌరారం, విశాలభారతి:** బైరవునిబండ గ్రామంలో ఈనెల 7 నుంచి శ్రీ గంగాభవాని సమేత శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలకు రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆదివారం బైరవునిబండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి నల్గొండ పట్టణ కేంద్రంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈనెల 7 నుంచి 11 వ తారీకు వరకు గ్రామంలో అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించడం జరు గుతుందని ,ఈనెల 8న శుక్రవారం మహాశివరాత్రి రోజున 12 గంటలకు స్వామివారి కళ్యాణం మూడు గంటలకు తలంబ్రాల కార్యక్రమం ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ముఖ్య ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్య క్రమానికి మండల వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు




# ఆత్మీయ సమ్మేళనం.. ఓ మధురానుభూతి

**సూర్యాపేట, విశాలభారతి:** విద్యార్థులు తన ఉపా ధ్యాయులతో నిర్వహించుకునే ఆత్మీయ సమ్మే ళనం ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని గీతాంంజలి పాఠశాల కరస్పాండెంట్ మారోజు భారతి విజయ్ కుమార్ అభిప్రాయ పడ్డారు. 2008 09 సంవత్సరపు విద్యార్థులు ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్ర సంగించారు. బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోధనతో పాటు సమాజంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు. పట్టుదలతో చదివిన ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అను భవిస్తున్నారని చెప్పారు. మున్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్,ఊటుకూరి రవీందర్, దామళ్ళ యల్లయ్య, గంట యల్లయ్య, విజయ, నిర్మ ల,పూర్వ విద్యార్థులు వినయ్,అశోక్,ఖాలేద్ తదిత రులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**మరిపెడ, విశాలభారతి:** మండలం వీరారం రెవెన్యూ పరిధిలోని దంటకుంట తండాకు చెందిన బానోత్ కోట్య ఇటీవల అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాం చంద్రునాయక్ ఆదివారం మృతుడి ఇంటిని సందర్శిం చి బాధితులను పరామర్శించారు. కోట్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ యువజన నాయకులు విజయ్ నాయక్, మహేష్ నాయక్ గ్రామ పెద్దలు బిచ్చు నాయక్, సోమ నాయక్, రెడ్డి నాయక్, హరి నాయక్, బాలకృష్ణ నాయక్, నరసింహ నాయక్, బాలాజీ నాయక్ తది తరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి

**సూర్యాపేట, విశాలభారతి :** చిన్నారుల చక్కని జీవితా నికి రెండు చుక్కలు మేలని, తల్లిదండ్రులు తప్పనిసరి గా ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల కు పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో పోలియో చుక్కల కార్యక్ర మాన్ని గిరినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికా రి డాక్టర్ శివప్రసాద్ తో కలిసి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. నిర్లక్ష్యం చేయకుండా పోలియో రహిత సమాజం కొరకు కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, జిల్లా నాయకులు చెంచల శ్రీనివాస్,నాగుల వాసు, నేరేళ్ల వేణు, పోలగాని ఉపేందర్,కొండా రాజేష్,రెడ్డి పల్లి శివ,పర్వతం ఉపేంద్ర చారి,ఏఎన్ ఎమ్ విజయ,ఆశ కార్యకర్త పారిజాత, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రిని విజయవంతం చేయాలి

■ **మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** పిల్లల మర్రి మహాశివరా త్రి ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిల్లలమర్రి మహా శివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈనెల 7 నుంచి 11 వరకు జరిగే మహా శివరాత్రి ఉత్సవాల కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు, దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మహాశివ రాత్రి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు వస్తారన్నారు. అధికారులు సైతం ఏర్పాట్లలో భాగస్వామ్యం కావాలన్నారు. పురాతన దేవాలయాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే జరిగింద న్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి గత కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే మరమ్మతులు చేసి ప్రహరీ గోడలను సైతం నిర్మించమన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సూ ర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, శివాలయాల కమిటీ చైర్మన్ కోట్ల సైదులు గౌడ్, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

■ **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, విశాల భారతి:** ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోతుల బాద గ్రామంలో నూతన మసీద్ ను ఎమ్మెల్యే యశ స్విని రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మా ట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. మైనారిటీలను అక్కున చేర్చుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. తమ పార్టీతో పాటు ప్రభుత్వంలోను ముస్లింలకు తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. షాదీ ముబారక్ కింద ముస్లింలకు లక్షా యాభై వేల ఆర్థిక సాయం అందించనున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాల్లో ముస్లింల కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టేందు కు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వచ్చే రంజాన్ వేడుకలకు కోతులబాద గ్రామంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియో జకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దు తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

■ **ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్**



**తుంగతుర్తి, విశాలాభారతి:** చిన్నారుల నిండు జీవితా నికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో చి న్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోలియో రహిత సమా జానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డాక్టర్ లింగమూర్తి, ఏఎన్ఎం భారతి, హెల్త్ అసిస్టెంట్లు సోమన్న, యాదగిరి, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# గృహజ్యోతి పథకం ప్రారంభించిన ప్రభుత్వ విప్

■ **డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**
■ **200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు**

**కురవి,విశాలభారతి:** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా 6 గ్యారంటీల ను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ప్రయాణం, 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ మీద ఉచిత వైద్యం, అందిస్తున్నామని నేడు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రతి ఇంటికి అందజేస్తున్నామ ని . కురవి మండల కేంద్రములో జీరో మీటర్ కరెంట్ బిల్లుని వినియోగదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని ఇందులో భాగంగానే ఈరోజు 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు మీటర్ బిల్లుని వినియోగదారులకు అందజేయడం జరిగిందని,వినియోగదారులకు జీరో కరెంటు బిల్లుని అందజేసిన ,డాక్టర్ రాంచందర్ నాయక్ వినియోగదారులతో సంభాషించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో విద్యుత్ శాఖ అధికారులు, ఎంపిడిఓ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు కార్యక ర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

■ మండల వైద్య అధికారిణి ఏకే సూర్య శిల్ప

**శాలిగౌరారం, విశాలభారతి :** మండలంలో పల్స్ పోలియోను మండల వైద్య అధికారి డాక్టర్ ఏకే సూర్య శిల్ప ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలో ప్రారంభించారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఏకే సూర్య శిల్ప మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియోపై విజయం సాధించాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయించి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలని అన్నారు బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలేనని ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలను వేయించుకోవాలన్నారు పిల్లలకి వచ్చే పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసింది అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కలను చిన్నారులకు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మొలుగురి భాస్కర్, ఏఎన్ఎం మయూరి, అంగన్వాడీ టీచర్లు సంధ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత భారత్ నిర్మిద్దాం

■ ఎంపిటిసి మీసాల ఉపేందర్

**పాలకీడు, విశాలభారతి:** రెండు పోలియో చుక్కలతో పిల్లలకు వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అని ప్రతి ఒక్కరూ 0నుంచి5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియోరహిత భారత్ గా నిర్మించడానికి కృషి చేయాలని ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ పిలుపునిచ్చారు.పోలియో ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని,హన్మయ్యగూడెం గ్రామంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం బెట్టెగూడెం, పాలకవీడు గ్రామాలలో పోలియోచుక్కలకేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ 5సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి ప్రతీ గ్రామంలో, వాడల్లో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహ ప్రాంతాల్లో ప్రభుత్వం పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా నిర్మించేందుకు భాగస్వామ్యులు కావాలని అన్నారు.5 సంవత్సరాల లోపు పిల్లలకు అందరికీ కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలనితల్లిదండ్రులు,వైద్యసిబ్బందినికోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, జయమ్మ, విజయసుశీల, అంజలి,అంగన్వాడి టీచర్స్ మనెమ్మ,ఆశ వర్కర్లు స్వాతి, ఉపేంద్ర,కవిత తదితరులు పాల్గొన్నారు.

## సీమర్ల విజేందర్ రెడ్డికి డాక్టరేట్
## పలువురు శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** నాగర్ కర్నూల్ జిల్లా, చారకొండ గ్రామానికి చెందిన సీమర్ల విజేందర్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ (P. hD) పట్టాను పొందాడు. పర్ఫామెన్స్ ఏవాల్యుయేషన్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ బై కనెక్టింగ్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ యూసింగ్ ఆప్టి మైజేషన్ మెథడ్ అనే అంశం పై ప్రొఫెసర్ మనే మంజుల పర్యవేక్షణలో పరిశోధనను చేసి అత్యుత్తమ జర్నల్ ఎల్సువేర్ లో పరిశోదన పేపర్ ను ప్రచురించారు. ఈ పరిశోదనలో ముఖ్యంగా రానున్న రోజులలో సోలార్ మరియు విండ్ పవర్ ని ఎక్కువగా ఉత్పత్తి చేసి వాటిని నెట్వర్క్ కు సప్లయ్ చేసినప్పుడు వాటివలన ఎదురయ్యే సమస్యలను ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ ని ఉపయోగించి వాటి పరిష్కారాలను తెలియచేశారు. ఈ పరిశోదనకు సహకరించిన Bos ప్రొ. మల్లేశం, విభాగధిపతి ప్రొ. విద్యాసాగర్ మరియు సహోపాధ్యాయులకు, ఉద్యోగులకు మరియు పీహెచ్డీ స్కాలర్ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.



## తైక్వాండో బెల్ట్ ఎగ్జామ్స్

**వనపర్తి, విశాల భారతి** :: జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ ఎగ్జామినేషన్ యాదవ సంఘం హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో ఉపాధ్యక్షులు మాస్టర్ జి ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కొత్తకోట పెబ్బేర్ గోపాల్పేట్ మండలాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. 30 మంది ఎల్లో బెల్ట్, రెడ్ బెల్ట్ 5మంది, మరో ఐదు మంది పరీక్షలు హాజరయ్యారు. వనపర్తి జిల్లా టైక్వాండో అధ్యక్షులు జి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా తైక్వాండ అసోసియేషన్ సభ్యులు వెంకటేష్,జిల్లా సభ్యులు యుగేందర్, రవికుమార్, మహేష్ , శివకృష్ణ, మదుకృష్ణ ,సాయి కృష్ణ లు పాల్గొన్నారు.

## మార్చి 12న చేవెళ్ళకి మందకృష్ణ మాదిగ



**చేవెళ్ల, విశాల భారతి:**చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ 7 నియోజవర్గాల అన్ని మండలలా ప్రధాన నాయకత్వంతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగళ్ళ ప్రశాంత్ మాదిగ, రంగారెడ్డి జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షుడు రవుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింలు మాదిగ, వికారాబాద్ జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగతో పాటు రంగారెడ్డి వికారాబాద్ రెండు జిల్లాల మండలాల ప్రధాన నాయకత్వం ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలో వర్గీకరణ చివరి దశకు చేరుకుందని అతి తొందరలో ఎస్సీ వర్గీకరణ జరగబోయే తరుణం ఆసన్నమైందని అన్నారు. మార్చి 12న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని నిర్వహించనునరని ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు భాను మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివ మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను హరిసుదన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## రెండు చుక్కలతో నిండు జీవితం

■ ఎంపీపీ జక్కుల అనిత

**భీమదేవరపల్లి, విశాల భారతి:**పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని 05 సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో చుక్కలను వేయించాలని భీమదేవరపల్లి మండలం ఎంపీపీ జక్కుల అనిత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీమదేవరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సాతురి రమాదేవి, ఎంపిపి కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల 1792 మంది 05 సంవత్సరాల లోపు పిల్లలకు 1753 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేసినట్లు వైద్య అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా రెహమాన్, శ్రీనాథ్, కేఎల్ఎన్ స్వామి, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల్ని రక్షించే కార్యక్రమానికి అశ్రద్ధ వద్దు

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిసి మాక్నూర్ మనోజ్ రావు చుక్కల మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 05 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియోను వేయించాలని కోరారు. అదేవిధంగా చిన్నారులను పోలియో వ్యాధి నుండి రక్షించే కార్యక్రమం కావున చిన్నారుల తల్లిదండ్రులు అశ్రద్ధ వహించవద్దని తెలిపారు. అదేవిధంగా ఆర్మూర్ నియోజక వర్గంలో అదనంగా మొబైల్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఆదివారం పల్స్ పోలియోని వేయించుకోని చిన్నారులకు నాలుగు ఐదు తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలువేయనున్నారు. ఈ కార్యక్రమంలో యం ఎల్ హెచ్ పి సతీష్, ఏఎన్ఎం దమయంతి, ఆశ వర్కర్లు లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## వర్గాలుగా విభజించకండి.....

■ కాంగ్రెస్ లో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ వాదే..

■ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం

**వనపర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ లో పనిచేస్తున్న ప్రతి నాయకుడు కాంగ్రెస్ నినాదానికి కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం జిల్లల చిన్నారెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొందరు చేసే తప్పిదాల వల్ల సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీకి మచ్చ వస్తుందని, ఇప్పటికైనా మీరు చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రాతినిధ్యం వహించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని పనిచేయాలని ఆయన హితవు పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. వర్గ రాజకీయాలు చేయడానికి తలెత్తింది మీరే ..! మొదటగా మీ తీరు మార్చుకోండి నాయకుల మధ్య సమన్వయం ఉంది కానీ మధ్యవర్తులుగా ఉన్న కొందరి వల్ల పార్టీకి, నాయకులకు మధ్య విభేదాలు సృష్టించడమే పనిగా పెట్టుకోవడం సరే కాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు యాదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, ఓబీసీ నాయకులు కోట్ల రవి, సీనియర్ నాయకులు రాగి వేణు, గొర్ల జాన్, తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం జగీర్యాల,పిప్రి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగీర్యాల ఎంపిటిసి సుమలతరాజేశ్వర్, పిప్రి ఎంపిటిసి సరితస్వామి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి వేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకుని చిన్నారులను పోలియోబారిన పడకుండా పోలియో చుక్కలను వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.



## రెండు చుక్కలతో పోలియో పై విజయం సాధిద్దాం..

**వనపర్తి, విశాల భారతి :**చిన్నారులకు రెండు చుక్కలు వేయడంతో జీవితంలో పోలియో మహమ్మారి తరిమి వేసిన వాళ్లమవుతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జయచంద్ర మోహన్ అన్నారు. ఆదివారం పోలియో దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 05 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించి విజయం సాధించాలన్నారు. సోమవారం, మంగళవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మైబైల్ బృందాలా ద్వారా కార్మిక పిల్లల కు పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇము మోనైజేషన్ అధికారిణి డాక్టర్ పరిమళ, మాస్ మీడియా ఇన్చార్జ్ చంద్రయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ మధు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కప్పల వాగు పెద్ద వాగులో నీళ్లు వదలాలి



**బాల్కొండ, విశాల భారతి**: బాల్కొండ నియోజకవర్గంలో ప్రవహించే కప్పల వాగు, పెద్దవాగులో ప్యాకెజ్ 21 ద్వారా ఏర్పాటు చేసిన ఔట్ లెట్ ల ద్వారా వాగుల్లోకి నీరు అందించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వాగు పరివాహక గ్రామాల రైతుల కోరిక మేరకు గడిచిన 20 రోజుల క్రితమే ఇరిగేషన్ సీఈతో ఫోన్ లో మాట్లాడి ఎమ్మెల్యేగా లెటర్ ద్వారా కూడా నీళ్లు వదలాలి అని విన్నవించడం జరిగిందని అన్నారు. ఆదివారం మరొసారి అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించాం కానీ నీటి విడుదల విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు అని చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా నీటిని వాగుల్లో వదలక పోతే ఆ రెండు వాగుల వెంబడి ఉన్న గ్రామాల వరి పంటలు ఎండిపోయే అవకాశం ఉన్నది కావున మొదటి విడతగా రోజుకు 300 క్యూసెక్కుల చొప్పున 10 రోజులు 0.5 టిఎంసిల నీరు వదలాలి అని అధికారులను ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రెండు రోజులు వేచి చూసి ఒకవేళ ఈ ప్రభుత్వం నీళ్లు వదలక పోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా పరివాహక గ్రామాల రైతులతో కలిసి ప్రత్యక్ష పోరాట కార్యాచరణ ఉంటుందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు.



## పిల్లల ఆరోగ్యం బాగుంటేనే సమాజం బాగుంటుంది

■ ఎమ్మెల్యే వేముల

**బాల్కొండ, విశాల భారతి:** పిల్లల ఆరోగ్యం బాగుంటేనే సమాజం బాగుంటుందని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు చిన్నారులకు స్వయంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు అంగవైకల్యం (పోలియో) రాకుండా పోలియో చుక్కలు తప్పని సరి వేయించుకోవాలని తెలిపారు. వైద్య బృందం,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి లు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీమా జమున, డిప్యూటీ డిఎంహెచ్ఓ రమేష్, వేల్పూర్ మెడికల్ ఆఫీసర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరడి భాగ్య,సామ మహిపాల్ రెడ్డి,ప్రతాప్,మండల,స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం...



**వనపర్తి, విశాల భారతి :**జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన గంధం ఉషన్న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు పిడి జయనంద్, స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి, స్థానిక నాయకులకు సమాచారం ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్.. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,విశ్వం బాబు,ఈరపోగు శ్రీను ఆగుపోగు సూరి, అంజి, తిరుపతయ్య, గంధం కృష్ణయ్య, ఖలీల్, తదితరులు ఉన్నారు.



# సీనియర్ సిటిజన్ అథ్లెటిక్స్ గేమ్స్

**బెల్లంపల్లి, విశాల భారత్**:సీనియర్ సిటిజెన్ అథటిక్స్ గేమ్స్ పోటీలో 800 మీటర్ స్పీడ్ వాకింగ్, 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం షార్ట్ పుట్ నిర్వహించడం జరిగింది. మొదటి రెండు, మూడో స్థానంలో నిలిచిన వారికి సిల్వర్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీలో ముఖ్య ఉద్దేశం 55 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్ లకు గేమ్స్ పెట్టడం. అందరూ ఉదయాన్నే వాకింగ్ చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి , సువర్ణ మేడం, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లీ జయరాం యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ నాయకులు నాతరి స్వామి, సువర్ణని, గైన మల్లేష్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు రత్నం రాజన్న, రంగ రామన్న, కందుల శ్రీనివాస్, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నిండు జీవితానికి రెండు చుక్కలు

- **గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్**



**శంకర్‌పల్లి, విశాలభారతి:** నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో వ్యాధి బారిన పడరని శంకర్‌పల్లి మండల గోపులారం గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మాజీ సర్పంచ్ పిల్లలకు పోలియో చుక్క మందు వేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా కూడా వారికి చుక్కల మందు వేయించాలని సూచించారు. నాయకులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, ఆశ వర్కర్ సువర్ణ, అంగన్వాడి టీచర్ సద్గుణ పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో**

5 సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించండి. పోలియో పై విజయం సాధించండని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బస్టాండ్ లో కమిషనర్ పోలియో చుక్కల మందు పిల్లలకు వేశారు. ఒకటవ వార్డు సింగపురం టవర్ లో కౌన్సిలర్ సంతోష్‌రాథోడ్ పిల్లలకు చుక్కల మందు వేశారు. మోకిలా గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి, ఎండిఓ వెంకయ్య గౌడ్ పిల్లలకు పోలియో చుక్కల మందు వేశారు. వారు మాట్లాడుతూ బిడ్డ అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అంజన్ కుమార్, శానిటేషన్ ఇన్స్ స్పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.



# జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఆవుల రవీందర్ రెడ్డి

**కూకట్‌పల్లి, విశాలభారతి:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్టాండింగ్ కమిటీ సభ్యునిగా నియమింతులయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా నాకు అవకాశం కల్పించిన మాజీమంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీర్, స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రవీణ్ కుమార్ కి ఘన సన్మానం

**మంచిర్యాల, విశాల భారతి**మంచిర్యాల జిల్లా కేంద్రంలో బెల్లంపల్లి చౌరస్తాలోని ప్రవీణ్ హాస్పిటల్ కీళ్ల ఎముకల వైద్య నిపుణులు బుద్దే ప్రవీణ్ కుమార్ ఎంబిబిఎస్, డి. ఆర్థో, ఆర్థోపెడిక్, సర్జన్ కి తెలంగాణ రాష్ట్ర ఉత్తమ డాక్టర్ గా మంచిర్యాల జిల్లా నుండి ఎంపికై బెంగళూరులో జరిగిన హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పురస్కారాన్ని స్వీకరించడం ఎంతో ఆనందనియకమని తెలియజేస్తూ రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని కోరుకుంటూ.. డాక్టర్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకముగా కలిసి పువ్వుల బొకేను చేతికి అందించి శాలువాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాయి జమ్మసాయి సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు నల్ల శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, కొంక రవి, అక్కల రవి, పెట్టం బాణేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్ , విశాలభారతి :**పల్స్ పోలియో కార్యక్రమం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఆయనమాట్లాడుతూ పోలియో టీకా, చిన్నారుల్లో వచ్చే పోలియో వ్యాధి నివారణకు ఉపయోగించే టీకా. ఇది క్రియారహిత ఇంజెక్షన్ ఐపివిగా, నోటి టీకా ఓపివి గా రెండు రకాలుగా ఉపయోగించబడుతుందన్నారు. ఈ రెండు టీకాలు ప్రపంచంలోని చాలా ప్రాంతాలలోని పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయని పేర్కొన్నారు.ఈ కార్యకమం లో చిలుక నగర్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యనాయకులు ,తదితరులు పాల్గొన్నారు




# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- **నారీశక్తి వందన్ 3కే రన్ లో**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,వారికి ప్రాధాన్యతనిస్తూ, సమన్యాయం కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన నారిశక్తి వందన్ 3కే రన్ లో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి గీత ,మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పందనతో కలిసి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడి రాణించాలని కోరుకున్నారు.ప్రతి మహిళా ఒక శక్తి అని వారికి అన్ని చోట్ల ప్రాధాన్యత ఇవ్వాలని, పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించి సమన్యాయం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రతి మహిళకు దక్కిన అరుదైన గౌరవం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకలు వరలక్ష్మి గారు,విద్యా పాండే గారు, మాధవీలత, శివా సింగ్, గోపాల్,రన్ కి విచ్చేసిన మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న కీసర గుట్ట.

**విశాలభారతి,కీసర:** కీసర గుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల జాతరకు జోరుగా ఆలయ అధికారులు పనులు చేయిస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో సుప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన కీసర గుట్ట నగరానికి దగ్గర ఉండడంతో ప్రతి ఏటా మహా శివరాత్రికి లక్షల సంక్యంలో భక్తులు కీసర గుట్టకు వస్తారు.కావున కీసర గుట్టలో మహా శివరాత్రికి ఆరు రోజులు జరిగే బ్రమోస్తవాలు భక్తుల సౌకర్యం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తటకం నాగలింగం శర్మ మాట్లాడుతూ ఇప్పటికే ప్రధాన ఆలయం రాజా గోపురంకు రంగులు వేయడం జరిగింది.ఆలయం చుట్టూపక్కల భక్తుల సౌకర్యం కోసం చాలువా పందిళ్లు కూడా వేయించడం జరిగిందని అన్నారు.మహా శివరాత్రికి దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల కూడా కీసర గుట్ట శివరాత్రి బ్రహ్మోస్తవల ఆహ్వాన పత్రిక అందించమని తెలిపారు.



చిర్యల గ్రామంలోనీ ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ ప్రారంభించారు.ఐదు సంత్సరాలలోపు ఉన్న పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గ్యామ నాయక్, డాక్టర్ స్వప్న రెడ్డి శ్రీ డాక్టర్ మను,పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్,ఏ ఎన్ ఏం,ఆశ వర్కర్,అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని NIN కాలనీ కమ్యూనిటీ హాల్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని బోడుప్పల్ 5వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో విజన్ మెడికల్ కాలేజీ బి ఫార్మ్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు.



# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్ సుజాత.

**విశాలభారతి,దమ్మాయిగుడ :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్జికే కాలనీ బస్తి దావఖానాలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని 2వ వార్డ్ కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.వార్డులో ఈ రోజు ఎవరు అయిన పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలు ఉంటే సంబంధిత అంగన్ వాడి కేంద్రంలో సంప్రదించండని వార్డులోనీ ప్రజలను కోరారు. అంగన్ వాడి టీచర్స్ కూడా పల్స్ పోలియో చుక్కల పై వార్డులో మరింత ప్రచారం చేసి ఐదు సంత్సరాల లోపు ఉన్న పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్,అష వర్కర్స్,వార్డులోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోయినుద్దీన్

**విశాలభారతి, కూకట్‌పల్లి :**కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా మొహమ్మద్ మొయినుద్దీన్ ను నియమిస్తూ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతిఒక్కరిని, నాయకులను, కార్యకర్తలను కలుపుకుపోవాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా రావు, తూము సంతోష్, సుంకన్న, పులి శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య, కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ ఇమ్యూనైజేషన్ డే'ను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న నేపద్యంలో, ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మల్లాపూర్ అంబేద్కర్ భవనంలో వేశారు. పల్స్ పోలియో కేంద్రాన్ని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాధవి, బిఆర్ఎస్ శ్రీనివాస్ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కమీషనర్ త్రిలేశ్వర్ రావు, మేనేజర్ జ్యోతి,విహరిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి,రవీందర్ రెడ్డి,మధు,మోహన్ రెడ్డి,తిరుమలేష్ పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలో పిల్లలకు పల్స్ పోలియో తప్పనిసరి

- **కార్పొరేటర్ లచ్చిరెడ్డి.**

**ఎల్బీనగర్ విశాలభారతి:**బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 2 సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు అన్నారు.5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అని. పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లి దండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి ,కాలనీ అధ్యక్షులు శివ కుమార్, జనరల్



సెక్రెటరీ మోహన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఖాన్‌లతో కలిసి చరణ్ డ్యాన్స్

గుజరాత్ జామ్ నగర్‌లో అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు చాలా మ్యాజిక్ ని క్రియేట్ చేస్తున్నాయి. అక్కడ వేదిక వద్ద చాలా మ్యాజికల్ మూవ్ మెంట్స్ ని స్టార్ల అభిమానులు వీక్షిస్తున్నారు. ఇంతకుముందే ఖాన్ ల త్రయంలో సల్మాన్ షారూఖ్ అమీర్ కలిసి ఆర్.ఆర్.ఆర్ నాటు నాటుకు స్టెప్పులేస్తున్న వీడియో, ఫోటోలు వైరల్ అయ్యాయి. ఒక సౌత్ సినిమా పాటకు వీరంతా అంబానీల పెళ్లిలో ప్రాధాన్యత నివ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆ మూడు ఉంటే వదులుకోను : రష్మిక ఇప్పుడు నాటు నాటు దరువులకు నృత్యం చేయడానికి బాలీవుడ్ దిగ్గజాలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ , అమీర్ ఖాన్‌లతో కలిసి వేదికపైకి వచ్చిన రామ్ చరణ్ ఫోటోలు వీడియోలు వైరల్ గా మారుతున్నాయి. వారంతా కలిసి నాటు నాటు హుక్ స్టెప్‌ను అదరగొట్టారు. అహూతుల్లో జోష్ ని నింపారు. నాటు నాటుకు ఒరిజినల్ మ్యూజిక్ కేటగిరీలో (విదేశీ సినిమాగా) ఆస్కార్ దక్కిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత చాలా వేదికలపై నాటు నాటుకు ప్రముఖులు నృత్యం చేసారు. వీటన్నిటిలో అంబానీ పెళ్లిలో ఖాన్ ల నృత్యం ప్రత్యేకంగా నిలిచింది. ఖాన్ లు వారు నటించిన సినిమాల నుంచి పాటలకు కూడా నృత్యం చేసారు. ఇక చరణ్ ఇంతకుముందు ఎం.ఎస్.ధోనీతో కలిసి దాండియా ఆడిన సంగతి తెలిసిందే. అనంత్ అంబానీ రాధిక మర్చంట్ మూడు రోజుల వివాహానికి ముందు జరిగిన వేడుకలలో సంగీత్ చాలా ప్రత్యేకంగా నిలిచింది. మొదటి రోజు ఈవెంట్లో రిహాన్నా డ్యాన్సుల కోలాహాలం వేడెక్కించింది.

# కవ్విస్తున్న శ్రీవల్లి జపాన్ క్లిక్స్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఇటీవల జపాన్ కు వెళ్లిన విషయం తెల్సిందే. ధనుష్ సినిమా షూటింగ్ మధ్య లో ఆపేసి మరీ జపాన్ లో జరుగుతున్న క్రంచీరోల్ అనిమే అవార్డ్స్ 2024 లో పాల్గొనేందుకు గాను రష్మిక మందన్న వెళ్లింది. అక్కడ నుంచి రష్మిక తెగ సందడి చేస్తూ ఫోటో షూట్స్ ఇస్తోంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం రష్మిక మందన్న షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో రష్మిక జపనీస్ లుక్ లో ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందమైన జపాన్ అందాలను ఆస్వాదిస్తున్నట్లు ఈ ఫోటోలు షేర్ చేసి రష్మిక పేర్కొంది. చేతిలో అరడజను సినిమాలు పెట్టుకుని రష్మిక ఇలా జపాన్ వెళ్లి చిల్ అవ్వడం ఏంటి అంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. అక్కడి అవార్డు వేడుక పూర్తి అయిన వెంటనే రష్మిక ఇండియా రానుంది. వచ్చిన వెంటనే ధనుష్ తో షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక రష్మిక మందన్న మరో వైపు పుష్ప 2 ఇంకా రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తోంది. అంతే కాకుండా హిందీ సినిమాలకు కూడా రష్మిక మందన్న తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రష్మిక మందన్న చాలా బిజీగా ఉంది. అయినా కూడా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తోంది.

# హుషారు బ్యూటీ అందాల షో అదుర్స్




కన్నడంతో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ దక్ష నాగర్కర్ కన్నడంతో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ దక్ష నాగర్కర్. ఈ అమ్మడు తెలుగు లో ఏకే రావు పీకే రావు అనే సినిమా తో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన కూడా హుషారు సినిమాలో నటించి మరోసారి తన అదృష్టం ను పరీక్షించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అవ్వడంతో పాటు మంచి నటన స్కిల్స్ ఉన్న ముద్దుగుమ్మ ఈ అమ్మడు అని పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. ఆ మధ్య నాగ చైతన్య తో ఒక వీడియో వల్ల సోషల్ మీడియా తెగ పాపులారిటీని సొంతం చేసుకున్న విషయం అందరికీ తెల్సిందే. ఆ మూడు ఉంటే వదులుకోను : రష్మిక ఈ అమ్మడు జాంబీ రెడ్డి తో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయ్యింది. సినిమాల్లో ఆఫర్లు ఆశించిన స్థాయిలో రాకున్నా కూడా ఇలా సోషల్ మీడియాలో అందాల షో చేస్తూ అదుర్స్ అనిపించుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి కవ్వించే ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. అందమైన దక్ష సెల్ఫీ పిక్స్ తో పాటు సింపుల్ అండ్ స్వీట్ అనిపించేంత అందంగా ఈ ఫోటోల్లో ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా దక్ష కి అదృష్టం కలిసి రాకపోవడం వల్లే ఇండస్ట్రీ లో బిజీ అవ్వలేక పోయిందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మార్చి 8 'ప్రేమలు' ట్రైలర్ లాంచ్

2024లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన మలయాళ చిత్రం 'ప్రేమలు' బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ఈ మూవీకి అమేజింగ్ రెస్పాన్స్ వస్తోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథాశంతో తెరకెక్కిన 'ప్రేమలు' సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకుంటున్నారు. తెలుగు ప్రేక్షకులు సైతం 'ప్రేమలు' సినిమా చూసి చాలా బావుందని అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి తనయుడు ఎస్.ఎస్.కార్తికేయ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగు పెట్టటమే కాకుండా 'ప్రేమలు' చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తుండటం విశేషం. మార్చి 8న ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తుండటంతో అభిమానులు ఎంతో ఆతృతగా సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ హైదరాబాద్‌లోని విఎన్ఆర్ విజేతలో జరిగిన కార్యక్రమంలో ట్రైలర్‌ను ఆవిష్కరించారు.

ట్రైలర్‌ను గమనిస్తే హైదరాబాద్ ట్రైన్‌లో ప్రయాణిస్తోన్న నెల్సన్, మమిత పాత్రలను చూపించటంతో ప్రారంభమవుతుంది. అలాగే మమిత నిద్రపోతున్న సమయంలో నెల్సన్ ఆమెకు తన ప్రేమను వ్యక్తం చేస్తారు. అక్కడి నుంచి నెల్సన్, మమిత మనసుని ఎలా గెలుచుకున్నాడనే జర్నీ ప్రారంభం అవుతుంది. నెల్సన్ పడే పాట్లు నవ్వును తెప్పిస్తున్నాయి. వీరిద్దరితో పాటు ఇతర పాత్రలను కూడా ట్రైలర్ లో చూపించారు. కామెడీ, ప్రేమ వంటి అంశాల కలగలిసిన సన్నివేశాలతో సినిమా ఉంటుందని ట్రైలర్ తో తెలుస్తుంది. ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.






# 4న వస్తున్న ఫ్యామిలీ స్టార్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా టీజర్ రిలీజ్ డేట్ అండ్ టైమ్ ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సినిమా టీజర్ ను రేపు మార్చి 4న సోమవారం సాయంత్రం 6:30 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు. "ఫ్యామిలీ స్టార్" టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సందర్భంగా ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. విజయ్ దేవరకొండ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. "ఫ్యామిలీ స్టార్" సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు."ఫ్యామిలీ స్టార్" చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. మరో నెల రోజుల టైమ్ మాత్రమే ఉండటంతో ప్రమోషన్ యాక్టివిటీస్ స్పీడప్ చేసింది మూవీ టీమ్. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, పోస్టర్స్, నందనందనా లిరికల్ సాంగ్ ను ఆడియెన్స్ బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇవన్నీ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన "ఫ్యామిలీ స్టార్" సినిమా సూపర్ హిట్ కానుందనే ఇండికేషన్స్ ఇస్తున్నాయి.

## లేడీ సూపర్ స్టార్ ఫాలో, అన్‌ఫాలో చర్చకు ఫుల్ స్టాప్

లేడీ సూపర్ స్టార్ నయనతార సోషల్ మీడియాలో ఎక్కువ యాక్టివ్ గా ఉండరు అనే విషయం తెల్సిందే. ఆమె చాలా అరుదుగా మాత్రమే సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ ఉంటారు. ఇతర హీరోయిన్స్ తమ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా ఫ్యాన్స్ కి దగ్గరగా ఉంటారు. నయనతార మాత్రం చాలా తక్కువ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. అలాంటి నయనతార ఉన్నట్లుండి తన ఇన్ స్టా అకౌంట్ నుంచి భర్త విఘ్నేష్ శివన్ ను అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. అదేంటి భర్త ను ఎందుకు నయన్ అన్‌ఫాలో అయ్యిందని అంతా కూడా రకరకాలుగా మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. పెద్ద ఎత్తున చర్చ షురూ అయ్యింది. చాలా మంది నయన్, విఘ్నేష్ బ్రేకప్ అంటూ మాట్లాడుకున్నారు. వాటికి చెక్ పెడుతూ మళ్లీ నయన్ తన భర్త విఘ్నేష్ ను ఇన్ స్టా లో ఫాలో అవ్వడం మొదలు పెట్టింది. అయినా కూడా ఏదో జరుగుతున్నట్లుగా అనిపిస్తుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. తాజాగా విఘ్నేష్ శివన్ తన భార్య నయనతార ఫోటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం ద్వారా పుకార్లన్నింటికి కూడా చెక్ పెట్టినట్లు అయ్యింది. సాంకేతిక కారణం లేదంటే మరేదైనా కారణం వల్ల నయన్ అకౌంట్ నుంచి కొన్ని గంటల పాటు విఘ్నేష్ శివన్ అన్ ఫాలో అవ్వడం జరిగిందేమో.. అసలు విషయం ఏంటి అనేది వారు చెప్తే కానీ క్లారిటీ వచ్చే అవకాశం లేదు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.